ANDHRA JYOTI VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ** Telephone : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పేజెంటీ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజరీ,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 308 | విజయవాడ, మే 13, 1970 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

ప్రమాదకరస్థాయికి చేరుకుంటున్న మతోన్మాదుల చర్యలు

అరికట్టడానికి ప్రభుత్వం నిర్దిష్ట చర్యలను పరిశీలిస్తున్నదని రాజ్యసభలో శ్రీ చవాన్ ప్రకటన

మతకలహాల నివారణలో సహకరించ వలసిందిగా సెక్యులర్ పక్షాలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12—

మహారాష్ట్రలో ఇటీవల జరిగినటువంటి మతకలహాలను అణచి వేయడంలో సహకరించవలసిందని హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో ప్రజాస్వామిక సెక్యులర్ పార్టీలను కోరారు.

మహారాష్ట్రలో జరిగిన మతకలహాల గురించి తిన్న చేసినప్రకటనపై విశదీకరణ కావాలని రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, మహమ్మదీయ కుటుంబాలపై నిర్దాక్షిణ్యంగా, వాళ్ళ నిక దాడులు జరిగినమాట వాస్తవమని ఆయన చెప్పారు. మహమ్మదీయులు ఎక్కువగా నష్టపోయారు. తగలబడిన ఇళ్ళన్నీ మహమ్మదీయులవి. వారిని కొట్టారు. చంపారని శ్రీ చవాన్ తెలియజేశారు.

ఈ సమస్యను చర్చకు తీసుకున్నప్పుడు సభలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఆ సమస్యపై పూర్తి చర్చజరగాలని సభ్యులు కోరారు. అందుకు శ్రీ చవాన్ అంగీకరించారు.

మత దురహంకార శక్తుల కార్యక్రమాలు ప్రమాద స్థాయికి చేరుకుంటున్నాయని ఆ కార్యక్రమాలను అరికట్టడానికి విశిష్ట చర్యలను పరిశీలిస్తున్నదీవీ చవాన్ చెప్పారు.

రాజకీయ జీవితంలోను, సాంఘిక జీవితంలోను మతదురహంకారం వల్లనే భివాండీలో అల్లర్లు జరిగాయనడంలో సందేహం లేదని హోంమంత్రి చెప్పారు.

హిందూమత దురహంకారంవుందని కమ్యూనిస్టు ఎకసభ్యుడు శ్రీ సర్దేశాయ్ చెప్పిన దానితో ఏకీభవిస్తూ, అక్కడ మరి ఒక మత దురహంకారంలేదని తాను చెప్పకూడదని శ్రీ చవాన్ అన్నారు.

తొంభై నిమిషాలసేపు ప్రశ్నలు, సమాధానాలు జరిగిన తరువాత ఈ విషయంపై మరి ఒకరోజున సాధారణ చర్చ జరపడానికి సభవారు అంగీకరించారు.

భివాండీ, జలగామ్‌లలో ఉన్న మత సామరస్యం విషయం ప్రస్తావించి, దళాధాలుగా ఉభయ మతాలకు చెందిన కుటుంబాలు సామరస్యంగా భివాండీలో వుంటున్నాయని వారి మధ్య సాంఘిక సంబంధాలు కూడా వున్నాయని శ్రీ చవాన్ చెప్పారు. జలగామ్‌లో కూడా అదేవిధమైన మత సామరస్యం వుందని, దురదృష్టవశాత్తు అక్కడ కలహాలు సంభవించాయని మంత్రి చెప్పారు.

లోకసభలో నేడే చర్చ

దేశంలోని మతకలహాల విషయంపై లోకసభలో రేపు మూడుగంటలసేపు చర్చ జరుగుతుంది.

ముస్లింలీగ్ సభ్యుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్ ఈ విషయం చెప్పారు.

భివాండీ, జలగామ్‌లలో జరిగినటువంటి అల్లర్లు ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపిస్తున్నట్టు బొంబాయి నుంచి తనకు టెలిగ్రామ్ అందింపని, ఎత్తికా వార్తలు దానిని ధృవపరుస్తున్నాయని శ్రీ ఇస్మాయిల్ చెప్పారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 12—విజయవాడలో నేటి గరిష్ఠ-ఉష్ణోగ్రత 101.3 డిగ్రీల హైట్ డిగ్రీలు వున్నది.

హైదరాబాద్‌లోని నేటి ఉష్ణోగ్రత 96.8

అదృశ్యమైన పెండికొడుకు

అలిస్సీ, మే 12—నిన్న ఇక్కడ కాథలిక్ చర్చిలో జరగవలసిన ఒక పెండ్లి అకస్మాత్తుగా ఆగిపోయింది.

అటు పెండ్లికూతురు వారు, ఇటు పెండ్లికొడుకు వారు చర్చికి వచ్చారు. దాదాపు అయిదు వందల మంది పెద్దలు కూడా హాజరైనారు కాని, పెండ్లికొడుకు హఠాత్తుగా అదృశ్యం కావడంతో సంతోషమయమైన వాతావరణం దుఃఖపూరితమైనదిగా మారిపోయింది.

పెండ్లికొడుకు తల్లిదండ్రులు, బంధుమిత్రులు విశ్లేషణలైనారు. పెండ్లి ముహూర్తమైనారు. అతిథులు నిరాశతో తిరిగి వెళ్ళవలసి వచ్చింది.

ఈ వార్త తెలియగానే పోలీసులు అదృశ్యమైన 23 సంవత్సరాల వయస్సు గల పెండ్లికొడుకు కోసం తీవ్రంగా అన్వేషణ ప్రారంభించారు.

వారు అన్ని స్టేషన్‌లకు హెచ్చరిక చేశారు. ఇక్కడికి 35 కిలోమీటర్ల దూరంలోవున్న కొచ్చామండలో ఆ యువకుని అరెస్టు చేశారు. పెండ్లి దుస్తులలో వున్నందువల్ల పోలీసులు అతనిని తేలికగా గుర్తుపట్టగలిగారు.

దక్షిణ రైల్వేలో రెళ్ళ రాకపోకల పరిస్థితి మెరుగుదల

మద్రాసు, మే 12—దక్షిణ రైల్వేలో రైళ్ళ రాకపోకల పరిస్థితి నేడు కొద్దిగా మెరుగుపడినట్టు ఒక ఎత్తికా ప్రకటనలో పేర్కొన్నారు.

గత ఏడు రోజులుగా డ్రైవర్లు, ఫైర్‌మెన్, తదితర సిబ్బంది సమ్మె చేయడం వల్ల రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

మద్రాసు సెంట్రల్ – తిరువెల్లూరు, మద్రాసుసెంట్రల్ – గుమ్మడిపూండిలమధ్య రైళ్ళ రాకపోకలు నేటిఉదయం 11 గంటల నుంచి తిరిగి ప్రారంభమైనట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇవాళ రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్ళను మద్రాసు-బెంగుళూరు, మద్రాసు-బొంబాయి జనతా-మద్రాసు రద్దు చేశారు. వెస్టుకోసు ఎక్స్‌ప్రెస్‌తోసహా మిగిలిన మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఇవాళ మామూలుగా నడవగలవని అనుకుంటున్నారు.

దక్షిణాది రాష్ట్రాలలో ఉక్కు ఫ్యాక్టరీలు

—ఆంధ్రజ్యోతి—

విదేశాల సలహాలను ప్రభుత్వం తీసుకొనబోదట

న్యూఢిల్లీ, మే 12—దక్షిణాది రాష్ట్రాలలో నెలకొల్పనున్న మూడు ఉక్కు ఫ్యాక్టరీలను విదేశీ సలహాదార్లను పిలిపించే ప్రతిపాదన ఏకీలేనని ఉక్కుశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు లోకసభలో చెప్పారు.

ఈ విషయంలో రెండు భారతీయ సంస్థలు సెంట్రల్ ఇంజనీరింగ్, దస్తూర్ సంస్థల సహాయాన్ని గైకొనగలమని ఆయన చెప్పారు.

ఆగ్నేయ లెబనాన్‌లో ఇజ్రాయెల్ టాంకులు

అరబ్ గెరిల్లా స్థావరాల నిర్మూలనకై ఘోరీపత్తున ప్రవేశించినట్టు వార్త

టెల్‌అవీవ్, మే 12—

హెర్మాన్ పర్వత పంక్తులపైన అరబ్ గెరిల్లాల స్థావరాలను నిర్మూలించేందుకుగాను ఇజ్రాయెల్ టాంకుదళాలు యుద్ధ విమానాల సహాయంతో నేడు తెలతెలవారుతుండగా పెద్దపెట్టున ఆగ్నేయ లెబనాన్‌లోకి చొచ్చుకు వచ్చాయి.

ఈ విషయాన్ని ఇజ్రాయెల్ సైనికాధికారవర్గం ఒక ప్రకటనలో తెలిపింది.

గత 20 సంవత్సరాలలోను, అంటే సుమారు 1948 తరువాత ఇంత పెద్ద ఎత్తున ఇజ్రాయెల్ దాడిజరిపి వుండలేదని ఇజ్రాయెలీలు అంటున్నారు.

ఆదీగాక, లెబనాన్ గడ్డపై ఇజ్రాయెల్ టాంకులు దిగడం యిదే మొదటిసారి.

ఇటీవల లెబనాన్‌ను స్థావరంగా చేసుకున్న అరబ్ గెరిల్లాలు ఇజ్రాయెల్ పట్టణాలపై రాకెట్లతో జరుపుతున్న దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ ఈ చర్యకు దిగవలసి వచ్చింది. ఇటీవల గెరిల్లా దాడుల మూలంగా ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు చనిపోయారు. అనేకమంది గాయపడ్డారు.

హెర్మాన్ ప్రాంతమంతా రాళ్ళగుట్టల మయమని, మందుకు సాగడానికి కష్టంగా వుందని ప్రత్యక్షసాక్షుల కథనం.

హెర్మాన్ పర్వతప్రాంతానికి దారితీసే రహదారులన్నింటిని ఇజ్రాయెల్ పోలీసులు మూసివేశారు. పత్రికా విలేకరులను పోరాట స్థలానికి దూరంగావుంచారు.

గెరిల్లాలతో సాగుతున్న ఈ పోరాటంలో ఇజ్రాయెల్ వైపున నష్టాలు ఎన్నో వెంటనే చెప్పలేక పోతున్నారు.

1948 లో జరిగిన అరబ్ - ఇజ్రాయెల్ యుద్ధానికి, 1967 నాటి పశ్చిమాసియా ఘర్షణలకు మధ్య కాలంలో లెబనాన్ ఇజ్రాయెల్ మధ్య పోరాటం అంటూ పెద్దగా జరిగిందిలేదు.

అగ్నేయ లెబనాన్‌లోని అర్కోబ్ ప్రాంతం పాలస్తీనా గెరిల్లాలకు బలమైన కేంద్రం. ఇప్పుడు ఈ ప్రాంతంపై ఇజ్రాయెల్ జెట్ విమానాలు, శతఘ్నులు దాడి చేస్తున్నాయి.

లెబనాన్ మంత్రివర్గం అత్యవసర సమావేశం

రాజధాని పరిస్థితిని గురించి చర్చించేందుకు లెబనాన్ మంత్రివర్గం సమావేశమవుతున్నట్టు బీరూట్ రేడియో ప్రకటించింది.

లెబనీస్ సైనికాధికార వర్గం ప్రకటన

బీరూట్, మే 12—ఈ రోజు తెలతెలవారుతుండగా దక్షిణ లెబనాన్‌లోకి చొచ్చుకు వచ్చిన ఇజ్రాయెల్ సైనిక దళంతో లెబనాన్ సైన్యం తలపడినట్టు లెబనీస్ సైనికాధికార వర్గం ప్రకటించింది.

పిడుగుపాటుకు ఇరువురి బలి

ఖమ్మం జిల్లా గ్రామంలో దుస్సంఘటన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, మే 12—గ్రామదేవతకు మొక్కుబడులు చెల్లించే నిమిత్తం మేక పోతులను బలి ఇవ్వడానికి ప్రక్క గ్రామానికి తీసుకువస్తున్న ఒక లంబాడీ గుంపుపై పిడుగుపడగా ఇద్దరు మనుషులు, మూడు మేకలు, ఒక దున్న పోతు మరణించిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

పోలీస్ ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారాన్ని బట్టి గత ఆదివారంనాడు రాత్రి ఖమ్మంజిల్లాలోని మహబూబాబాద్ తాలూకా కొమ్మారం గ్రామం నుంచి కంచెర్లగ్రామంలోని ఒక దేవతకు బలిఇచ్చే నిమిత్తం వెడుతూ సుమారు 15 మంది లంబాడీలు కిస్టాపురం చేరుకున్నారు.

ఆ రాత్రి ఎనిమిది గంటలకు కుండపోతగా వర్షం ప్రారంభం కావడంతో ఒక దేవాలయంలో తలదాచుకున్నారు.

ఇదుపు వ్యక్తులు ఎద్దులను, ఆహార ధాన్యాలను సురక్షితమైన ప్రదేశానికి చేర్చడానికి బయటకు రాగా పిడుగుపాటుకు గురై మరణించినట్టు తెలుస్తున్నది.

పాట్నా కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఇంటిపై బాంబులు

నక్సలైట్స్ చర్య

పాట్నా, మే 12 పాట్నా కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఇంటిపై గత రాత్రి నక్సలైట్స్ అని నమ్ముతున్న కొంతమంది ప్రేలుడు పదార్థాలు విసరడంవల్ల, ఆయన డ్రాయింగ్ రూమ్ కిటికీ తలుపులు ధ్వంసమయ్యాయి.

గత ఏప్రిల్ 30 వ తేదీన, తమ కళాశాలలోని విద్యార్థితో సహా నక్సలైట్సని నమ్ముతున్న ఎనుగురు వ్యక్తులను పోలీసులు అప్పగించానని, దానికి ప్రతీకారంగా వారు ఈ పని చేసి వుంటారని తాను భావిస్తున్నట్టు ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ సింగ్ తెలియజేశారు.

పరిపంటలో కొత్త రికార్డు

—ఆంధ్రజ్యోతి—

కరీంనగర్ జిల్లా రైతుచే ఎకరానికి 62 క్వింటాల్స్ ఉత్పత్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 12—కరీంనగర్‌జిల్లా గంగాధర పంచాయతీ సమితి నాగిండ్లపూర్ గ్రామంలోని ఒక రైతు శ్రీ కె. ప్రతాపరెడ్డి ఒక ఎకరంలో 62-50 క్వింటాల్స్ ధాన్యం పండించి రికార్డు స్థాపించాడు.

శ్రీ ప్రతాపరెడ్డికి 2.5ఎకరాలు మాత్రమే భూమి వున్నది

ఉత్తర కలకత్తాలో నక్సలైట్స్ దౌర్జన్యకాండ

బాంబులతో దాడిచేయగా పోలీసు కాల్పులు

కలకత్తా, మే 12—

ఉత్తర కలకత్తాలోని భూపెన్‌దోస్ ఎవెన్యూపట్ల ప్రభుత్వ బస్సులకు నిప్పుపెట్టి, బాంబులతో పోలీసు పార్టీపై దాడిచేసిన నక్సలైట్స్ అని నమ్ముతున్న యువకుల గుంపును చెదరగొట్టడానికి నేటి ఉదయం పోలీసులు నాలుగురౌండ్లు కాల్పులుజరిపారు.

బాంబు ప్రేలుడువల్ల పోలీస్ జవాన్ ఒకరు తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తున్నది.

దాన్యాయపు ఉపయోగించి నిప్పుటికి ప్రమాణం లేకపోయినందున పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చింది.

సుమారు 20 మంది యువకులు ఇనుప కడ్డీలు, బాంబులతో ప్రక్క సందులో నుంచి వచ్చి రోడ్డు ప్రక్కన నిలబెట్టిన బస్సుపై దాడిచేసినట్లు ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలియజేశారు.

ఇనుప కడ్డీల తోకొంతమంది బస్సుపై కొడుతూ ఉండగా, మరి కొందరు దానికి నిప్పుపెట్టారు.

అక్కడికి పోలీసులు రాగానే ఆ యువకులు వారిపై బాంబులతో దాడిచేశారు. అందువల్ల ఒకరు గాయపడ్డారు.

ప్రెసిడెన్సీ కళాశాలలో బాంబుల ప్రేలుళ్ళు

సెంట్రల్ కలకత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాల ఆవరణలో పెట్రో ఉన్నత తరగతికి చెందిన బాంబులు నేటి ఉదయం ప్రేల్చడంతో బి. ఎస్‌సి పరీక్షలకు అంతరాయం కలిగింది.

వెంటనే పోలీసులు తోర్కొని కదిలించుకున్నారు. భయంతో విద్యార్థులు పారిపోవడం కనిపించింది

ఎలెక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్ పోలీసుల స్వాధీనం

61 వేల రూపాయల విలువగల ఎలెక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్‌ను, నగరం ఉత్తర శివార్లలోని జెస్సోర్ రోడ్డుపై ఒక ఇంటి వ్యాన్ నుంచి పోలీసులు నిన్న స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తున్నది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు బరాక్‌పూర్ డిపో నుంచి మే 9 వ తేదీన తరుపాకి చూపించి బెదిరించి అపహరించిన ట్రాన్స్‌ఫార్మర్లలో ఇదొకటని నమ్ముతున్నారు.

ఈ సందర్భంగా బోర్డు దర్వాన్‌తో సహా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

మూడు హత్యలు

24 పరగణాల జిల్లాలోని హబ్రాపట్ల నిన్న వరుసగా మూడు హత్యలు జరిగినట్టు పోలీసులు తెలియజేశారు.

నిన్న మధ్యాహ్నం ఒక దారిక కేసుకు సంబంధంఉన్న వ్యక్తిని కొట్టడంవల్ల చనిపోయాడు. తరువాత, సైకిల్‌మీద వెడుతున్న వ్యక్తిని వెనుక నుంచి ఎవరో పొడిచంపారు.

సాయంత్రం తలకాయలేని మొండెం అదే ప్రాంతంలో పోలీసులకు కనిపించింది. ఉన్నత పోలీసు అధికారులు ఈ హత్యల విషయం దర్యాప్తుచేస్తున్నారు.

మార్క్సిస్టుపార్టీ విమర్శ

నక్సలైట్స్ విద్యా సంస్థలపై చేస్తున్న దాడులను మార్క్సిస్టుపార్టీ "థియరీ పీపుల్స్ డెమోక్రసీ" సంపాదకీయంలో తీవ్రంగా విమర్శించారు.

నక్సలైట్స్ చర్యలు వర్గ శత్రువులకు ఉపయోగపడుతున్నాయని ఆ సంపాదకీయంలో వ్రాశారు. ఆ దౌర్జన్య చర్యలు ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న ప్రజా ఉద్యమానికి సంబంధం లేదని తెలియజేశారు.

హుగ్లీ జిల్లాలో 354 మంది అరెస్టు

నిన్నరాత్రి బిధ ఆలోచనాక్రమం 161 మందిని అరెస్టు చేయడంతో హుగ్లీ జిల్లాలో అరెస్టు చేసినవారి సంఖ్య 354 కు చేరింది.

వీరిలో 63 మంది నక్సలైట్స్ వున్నారని జిల్లా పోలీసు సూపరింటెండెంటు చెప్పారు.

కొన్ని బాంబులు, బాంబులు తయారు చేసే వస్తువులు కూడా దొరికినట్టు ఆయన చెప్పారు.

ఉత్తర పారా చిన్‌సురాలలోని రెండు విద్యాసంస్థలపై నక్సలైట్స్ విద్యార్థులు ఎర్రజెండాలను ఎగురవేశారని, పోలీసులు రాకముందే వారు వెళ్ళిపోయారని పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు.

తరువాత పోలీసులు ఆ జెండాలను తొలగించారు.

కాని ఎటువంటి ప్రతిపాదన లేదు. ఈ సందర్భంగా ఎవరినీ అరెస్టు చేయలేదు.

బాంబులు ప్రేలి ఒక వ్యక్తికి తీవ్రగాయాలు

దక్షిణ కలకత్తాలోని ఒక ఇంటిలో గత రాత్రి బాంబులు ప్రేలడంవల్ల ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.

గాయపడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి ఆస్పత్రికి పంపించారు. ఆ ఇంట్లో బాంబులు తయారుచేస్తుండగా ఈ సంఘటన జరిగిందని భావిస్తున్నారు. ఆ బాంబులు, కొన్ని ప్రేలుడువస్తువులు ఆ ఇంటిలో పోలీసులకు దొరికాయి.

"పరిశ్రమ లాభాలపై పరిమితి విధించే ప్రశ్నలేదు"

లోకసభలో మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 12—

పరిశ్రమల లాభాలపై పరిమితి విధించే సమస్యలేదని పారిశ్రామిక అభివృద్ధి కంపెనీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ కె. ఎల్. గుప్తా అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, ఉత్పత్తిచేసే సంస్థల సగటు లాభాలు పన్నులు మినహాయింపు తర్వాత నూటికి ఎనిమిది వంతులు మాత్రమేనని, సింథటిక్‌యార్న్, కెమికల్స్ వంటి కొన్ని పరిశ్రమలలో లాభాలు నూటికి 18 వంతులు వుండివచ్చునని తెలియజేశారు.

అయినా లాభాలపై పరిమితి విధించడం సముచితంకాదని, ఎందువల్లనంటే దానివల్ల అభివృద్ధి కుంటువడగలదని ఆయనఅన్నారు.

లాభాలను తక్కువగా చూపెట్టడానికి లాభాల నుంచి పెక్కుఖర్చులను తీసివేస్తున్న విషయం విశదమేనని అహమ్మద్ అంగీకరించారు. అట్టి ఖర్చులను లాభాల నుంచి తీసివేయకుండా నిరోధించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలను గైకొన్నదని, దాని ఫలితం వుండగలదని ఆయన చెప్పారు.

విదేశ కంపెనీలు ఏడాదికి ఎనిమిది లక్షలనిమెంటు ఉత్పత్తి చేయాలనని ఆయన తెలియచేశారు.

విదేశ సంస్థల సహకారంతో నెలకొల్పే సంస్థలకు విడిచిన పిలుపుకు తక్కువగావుండే వాటికి మాత్రమే అనుమతించడం జరుగుతున్నదని, దానివల్ల విదేశ సాంకేతిక విజ్ఞానం మనకు లభిస్తాయని మంత్రి చెప్పారు. పన దేశ ప్రయోజనాల దృష్ట్యానే వాటిని అనుమతించడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

మూడు కోట్ల పెట్టుబడితో విదేశీ సహకారంతో నెలకొల్పిన పానియాలను తయారు చేసే సంస్థ ఏడాదికి అయిదు కోట్ల రూపాయలను విదేశాలకు పంపుతున్నదనిని, ఈ పరిశ్రమ అవసరమా ? అని శ్రీ అమృత్ సహతా ప్రశ్నించారు.

ఈ వస్తువు పరిమాణం కాలంక్రమేణ నెలకొల్పారని శ్రీ అహమ్మద్‌జవాబుచెప్పారు.

చతుర్థ ప్రణాళికలో నాల్గు సిమెంటు ఫ్యాక్టరీలు

లోకసభలో మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 12—చతుర్థ ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో నాలు సిమెంటు ఫ్యాక్టరీలు నెలకొల్పనున్నట్టు పారిశ్రామిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు లోకసభలో చెప్పారు.

మధ్యప్రదేశ్‌లోని మాండ్సూర్‌లోను, మైసూర్‌లోని కుర్కుంటలోను సిమెంట్ ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి ప్రభుత్వం ఆమోదించినదని ఆయనఅన్నారు. మాండ్సూర్ ఫ్యాక్టరీ 1970 జూన్‌నాటికి ఉత్పత్తి ప్రారంభించాలని ఆయన అన్నారు.

అస్సాంలోని బంకాడిలో ఒక ఫ్యాక్టరీ నెలకొల్పడానికి సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగినదని. హిమాచల్ ప్రదేశ్‌లోని పాపోటాలో కూడా అటి ఫ్యాక్టరీనే నెలకొల్పే విషయం పరిశీలనలో కలదని శ్రీ ఫక్రుద్దీన్ చెప్పారు.

ఈ కొత్త ఫ్యాక్టరీలు ఏడాదికి ఎనిమిది లక్షలనిమెంటు ఉత్పత్తి చేయాలనని ఆయన తెలియచేశారు.

పర్యవేక్షకులు లేక పరీక్షలు నిలుపుదల

[illegible] విశ్వవిద్యాలయంలో

[illegible] మే 12 — పర్యవేక్షకులు లేని [illegible] లో విశ్వవిద్యాలయ పరీక్షలు [illegible] జరగలేదని. ఉపాధ్యాయుల [illegible] ఒకరు తెలియజేశారు.

[illegible] లో ఒక పర్యవేక్షకుని [illegible] పర్యవేక్షణ కార్యక్రమం [illegible] సరిపోని గత శనివారం నాడు జరిగిన ఉపాధ్యాయుల సంఘం సమావేశంలో [illegible]

నిన్న విద్యా [illegible] ప్రశ్నా పత్రాలకు సమాధానాలు [illegible] వలసి వచ్చింది. 350 మంది ఉపాధ్యాయులలో [illegible] రెండువందల మంది ఉపాధ్యాయులు పర్యవేక్షకులుగా రావలసి వుంది.

అండమాన్‌లోని "ఒన్‌గే" జాతి క్షీణత

హైదరాబాద్, మే 12 — లిటిల్ అండమాన్‌లోని "ఒన్ గే" తెగ త్వరిత గతిన అంతరిస్తున్నది.

అండమాన్ గ్రూప్‌లోని ద్వీపాల దక్షిణ భాగంలో గల ఈ చిన్న అండమాన్ ద్వీపానికి చెందిన తెగలో 129 మంది వున్నారు.

ఈ తెగకు ఇంతవరకు దూరాభారాల గురించి, కాలం లేదా బంగారం గురించి ఎట్టి అభిప్రాయం లేదు. వారు వాస్తవంగా గుర్తించేవి మూడు రోజులు మాత్రమే—నిన్న, నేడు, రేపు-అని ఇక్కడ ఇటీవల జాతీయ పౌష్టికాహార (న్యూట్రిషన్) సంస్థ నిర్వహించిన సర్వేలోట్టి తెలుస్తున్నది.

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శనపై నిర్వహించిన ఈ సర్వేలో, "ఒన్‌గే"జనాభా తగ్గడంకు సరైన పోషకాహారం లేకపోవడం కారణం కావచ్చని పేర్కొన్నారు.

వరుడు చి॥ భూపతిరాయుడు

వధువు చి॥ సౌ॥ ఉమారాణి

కృతజ్ఞతలు

ఈ నెల 7 వ తేదీన మా కుమారుడు

చి॥ భూపతిరాయుడుకు

కపిలేశ్వరపురం వాస్తవ్యులు శ్రీ మండవ పాపారావుగారి కుమార్తె చి॥ సౌ॥ ఉమారాణితో జరిగిన వివాహ మహోత్సవ శుభకార్యమందు మేము మా ఆహ్వానాన్ని మన్నించి స్వయముగా విచ్చేసిన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు అందచేసిన పెద్దలకు బంధుమిత్రులకు మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు. ఇట్లు,

పిన్నమనేని వెంకటకుటుంబరావు, అన్నపూర్ణమ్మ.

శ్రీరామవంద్ర విలియం.
రుద్రపాక.

1970 మే 13 బుధవారం
శ్రీసాధారణనామ సంవత్సర వైశాఖ శు॥ అష్టమి
అష్టమి: తె॥ 6-12 ఆశ్లేష: సా॥ 6-22
శేష వ్యర్యం: ఉ॥ 7-32 వరకు
1970 మే 14 గురువారం
శ్రీసాధారణనామ సంవత్సర వైశాఖ శు॥ నవమి
నవమి: తె॥ 6-20 మఘ: రా॥ 7-46
వ్యర్యం: ఉ॥ 6-17 నుంచి 8-08 వరకు
ప. తె॥ 4-26 నుంచి

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

మత సామరస్యం

మహారాష్ట్రలో జరిగిన మతకలహాలకు తాను పొందిన విభ్రాంతిని, లజ్జను మాటలలో వ్యక్తం చేయడం కష్టమని హోం మంత్రి శ్రీ చవాన్ లోకసభలో చెప్పారు. ఈ వాక్యం అంటున్నప్పుడు ఆయన కంఠం గద్గదిక మైందట.

భివండి, జల్‌గాం, వాటి పరిసరాలతో కొన్ని రోజుల క్రిందట జరిగిన ఘోర సంఘటనలకు ఎవరు విభ్రాంతి పొందరు? ఎవరు లజ్జాభారంతో తలవంచుకోరు?

మతోన్మాదం, భివండి, జల్‌గాం, వాటి పరిసరాలతో కొన్ని రోజుల క్రిందట జరిగిన ఘోర సంఘటనలకు ఎవరు విభ్రాంతి పొందరు? ఎవరు లజ్జాభారంతో తలవంచుకోరు?

మతోన్మాదం మానవత్వానికి విలువ ఇచ్చే ఏ వ్యక్తి లయినా విభ్రాంతి పొందగల సంఘటనలే అవి; లజ్జింపవలసిన సంఘటనలే అవి. సందేహంలేదు. అవి తనలో రేకెత్తించిన భావాలను వ్యక్తం చేస్తున్నప్పుడు శ్రీ చవాన్ కంఠం గద్గదికం కావడంలో ఆశ్చర్యంలేదు.

ఒకరిద్దరు కాదు; అధికార వార్తల ప్రకారమే భివండి పట్టణంలో 49 మంది, జల్‌గాంలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది గాయపడ్డారు. ఆ రెండు పట్టణాలలో లూటీలవల్ల, దహనాలవల్ల కోట్ల కొలది ఆస్తి నష్టమైంది. జరిగిన బీభత్సాన్ని అధికార వార్తలే ఇంతగా వర్ణిస్తుంటే యథార్థం మరెంత హృదయవిదారకంగా వుంటుందో ఊహించుకోవలసిందే.

ఇటువంటి సంఘటనలలో రాజకీయపక్షాల ప్రత్యక్షబాధ్యత వుండవచ్చు. వుండకపోవచ్చు. కాని, దేశంలో మొత్తంపై మత విభేదాలు, కులవిభేదాలు, ఇతరమైన వర్గవిభేదాలు అంతరించకుండా కొనసాగడానికి, వాతావరణాన్ని కలుషితం చేయడానికి రాజకీయ పక్షాలకు పరోక్ష బాధ్యత ఎంతోకొంత లేకపోలేదు. తమ పార్టీకోసం, మత ప్రాతిపదిక కలదని బహిరంగంగా చెప్పుకున్నా, లేకపోయినా ఇంచుమించుగా దేశంలోని ప్రతిభాజకీయపక్షం కులం, మత, ఇత్యాది విభేదాలను ఆధారం చేసుకునే నడుస్తున్నది. ఎన్నికలు వస్తే, ఏ నియోజకవర్గంలో ఏ మతస్థులు, లేదా ఏ కులస్థులు ఎక్కువగా వుంటే ఆ నియోజకవర్గంలో ఆ మతానికి, లేదా ఆ కులానికి చెందిన అభ్యర్థిని ప్రతి రాజకీయపక్షం నిలబెట్టడం, కుల, మత ప్రాతిపదికపై ప్రచారం చేయడం జరుగుతున్నది.

జనసంఘం కమ్యునల్‌పార్టీ అని కాంగ్రెసువారు, ముఖ్యంగా కొత్త కాంగ్రెసువారు విమర్శిస్తారు. ఈ విమర్శ నిజం కాపచ్చు. కాకపోవచ్చు. కాని, కొత్త కాంగ్రెసు నిజంగానే ఈ విషయంలో పడికట్టుకున్నదా? కేంద్రంలో తాను అధికారంలో కొనసాగడానికి గాను ముస్లింలీగ్, అకాలీదళ్, డి. ఎం. కె. పార్టీల సహాయాన్ని అది పొందడంలేదా? ఇవన్నీ కమ్యునల్ పార్టీలు కావా?

అందుచేత దేశంలో మత సామరస్యాన్ని కాపాడడంలో, దాన్ని పెంపొందించడంలో రాజకీయ పక్షాలపై గురుతర బాధ్యత వున్నది. ఈ బాధ్యత సరి లవి నెరవేర్చలేకపోవడం శోచనీయం.

ఈ దేశంలో హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు, పార్సీలు, బౌద్ధులు మరెందరో వివిధ మతాల వారున్నారు. అయినా, ఎల్లరు భారతీయులే. ఈ దేశంలో నివసించే ఏ వ్యక్తి అయినా ముందు భారతీయుడు. ఆ తర్వాతనే హిందువైనా, ముస్లిం అయినా, మరొక మతస్థుడైనా. ఈ భావాన్ని ప్రజలలో పాదుకొల్పడానికి తీవ్ర కృషి జరిగాలి. మతానికి అతీతమైన భారతీయ సంస్కృతిని రూపొందించడానికి ప్రయత్నం జరగాలి.

ఒకనాడు అక్బర్, హిందూ ముస్లిం సామరస్యాన్ని పెంపొందించడానికి యత్నించాడు. కబీర్, నానక్ వంటి మత సంస్కర్తలు, ఇటీవలి కాలంలో గాంధీజీ మతాలను మించినది మానవత్వమన్న విషయాన్ని తమ జీవితం ద్వారా, బోధల ద్వారా ప్రచారం చేశారు. ఆ మహా మహుల బోధలు బూడిదలో పోసిన పన్నీరుగానే మిగిలిపోరాదంటే వారు ప్రారంభించిన మతసామరస్య ప్రచారోద్యమాన్ని కొనసాగించడానికి ఈనాడు ప్రతి రాజకీయ పక్షం, ప్రతి ప్రజాహిత సంస్థ పూనుకోవాలి.

"ఒరిస్సా ప్రభుత్వాన్ని పడగొట్టే సంకల్పం ప్రధానికి లేదు"

శ్రీమతి గాంధి సన్నిహిత వర్గాల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 12— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఒరిస్సా నాయకులను కొంతమందిని కలుసుకొని, ప్రస్తుతం మిశ్రమ మంత్రివర్గాన్ని పడగొట్టడానికి వారితో ఒక అవగాహనకు వచ్చినట్లు ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలు "శేషం కట్టుకథ"లని ప్రధాని సన్నిహిత వర్గాల వారు చెప్పారు.

మిశ్రమ మంత్రివర్గాన్ని పడగొట్టడం వల్ల తనకు ఎట్టి ఆసక్తి లేదని ప్రధాని విద్వేషంగా, బహిరంగంగా ప్రకటించారని ఆ వర్గాలవారు తెలియజేశారు.

జనకాంగ్రెసును కాంగ్రెసు ఒరిస్సా శాఖగా తాము గుర్తించగలమని ప్రధాని ప్రకటించినట్లు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ప్రధాని ఎన్నడూ అట్టి వాగ్దానం చేయలేదని ఆ వర్గాల వారు చెప్పారు.

కమిటిన వారంలో ప్రధానితో ఒరిస్సా విద్యామంత్రి రాష్ట్ర ఆర్థిక అవసరాలను గురించి మాత్రమే చర్చలు జరిగినట్లు వారు పేర్కొన్నారు.

"బాహ్రెన్ స్వతంత్ర దేశంగా వుండాలి"

భద్రతాసంఘం తీర్మానం

న్యూయార్క్, మే 12— పెర్షియన్ గల్ఫులోని బాహ్రెన్ స్వతంత్ర దేశం కావాలన్న పిపాసను భద్రతాసంఘం విన్న ఏకగ్రీవంగా ఆమోదించింది.

బాహ్రెన్ విషయంపై ఇరాన్, బ్రిటన్‌ల మధ్యగల వివాదాన్ని పరిష్కరించవలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శి ఉతాంట్ పంపిన ప్రతినిధి నివేదిక ఆధారంగా భద్రతాసంఘం ఈమధ్య గైకొన్నది.

భద్రతాసంఘం తీర్మానానికి తాము కట్టుబడి వుండగలమని ఇరాన్ ప్రతినిధి శ్రీ మెహర్ చెప్పారు.

భద్రతాసంఘం నిర్ణయం పర్షియన్ సింధు శాఖలో సహకారానికుల అవరోధాలను తొలగించినదని అయన అన్నారు.

శ్రీ గోయంకాపై కేసు నమోదు

లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 12—కేంద్ర నేరపరిశోధక సంస్థ 1970 ఫిబ్రవరి 14వ తేదీన శ్రీ రామనాథ్ గోయంకాపై ఒక కేసును నమోదు చేసినట్టు నేడు లోకసభలో శ్రీ రరిరే అడిగిన ప్రశ్నకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ లిఖితపూర్వకంగా సమాధానం చెప్పారు.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లోని 121 ది. సెక్షన్ కింద శ్రీ గోయంకాపై క్రిమినల్ కుట్ర జరిపిన నేరాన్ని ఆరోపించినట్లు అయన తెలియజేశారు.

409 సెక్షన్ కింద నమ్మకద్రోహం జరిపినట్లు 477 (ఎ) సెక్షన్ కింద తప్పుడు అకౌంట్లను చూపినట్లు కూడా ఆయనపై నేరారోపణ చేసినట్లు మంత్రి చెప్పారు.

రష్యా సహాయానికై నాసర్ అభ్యర్థన

వాషింగ్టన్, మే 12— అత్యావశ్యకమైన ఆయుధాలను, వాటికి వాడే సాంకేతిక నిపుణులను ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు ఎంపవలసిందిగా ప్రెసిడెంట్ నాసర్ సోవియెట్ యూనియన్‌ను కోరారు.

ఒక ఇంటర్వ్యూలో నాసర్ ఈ కోర్కె వెలిబుచ్చారు.

"మాకే అంతా తెలుసునని కొని గర్వించడానికి 1967 లో మేము తెలుసుకున్నాం. ఇప్పుడు మాకు రష్యన్లు గురువులు" అని అయిన అమెరికన్ "న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్" పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

"పశ్చిమదేశాలతో యుద్ధం కొనసాగినంత కాలము మాకు రష్యన్ల సహాయం అవసరం అవుతుందనే" అయన చెప్పారు.

ప్రయివేట్ బస్సులకు నిప్పు

కలకత్తా, మే 12—

ఇక్కడ చౌరంగీప్రాంతంలో ఉద్రిక్తత లైన గుంపొకటి నిన్న సాయంత్రం ప్రయివేట్ బస్సులకు నిప్పు పెట్టింది అందువల్ల ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఈ సందర్భంగా ఎవరినీ అరెస్టు చేయలేదు.

చంద్రమండలం — ఇప్పటికీ జవాబులు లేని పెక్కు ప్రశ్నలు

(నిన్న సంచిక తరువాయి)

చంద్రునికి 30-40 గజాల అయస్కాంత శక్తి గలదని అపోలో-12 యాత్రికులు వదలివచ్చిన 'అయస్కాంత కొలమాని' తెలియజేసింది. భూమి అయస్కాంత శక్తికన్నా (35000 గామా) ఇది ఎన్నో వంతులు తక్కువైనా, శాస్త్రజ్ఞులు ఊహించిన దానికన్న చాలా ఎక్కువ. ఈ యాత్రికులు వదలివచ్చిన 'ప్రకంపన కొలమాని' చంద్రునిలో జరిగే ప్రకంపనాలను ధ్రువపరిచింది. అపోలో-13 యాత్రలో రాకెటు చంద్రుని ఢీకొట్టడంవలన చంద్ర గోళం ఉద్భవంగా కంపించిందని తెలిసినది. చంద్రుని ఆకర్షణశక్తి భూమి ఆకర్షణలో 1/6 వ వంతు కలదు. చంద్రుని గతిశక్తి (కినెటిక్ ఎనర్జీ) 0.40 × 10-36 ఎర్గులు. భూమిగతిశక్తి 2.14 × 10 36 ఎర్గులు.

చంద్ర పదార్థ పరిశీలనలు

అపోలో 11, 12 రోమగామలు తాము సేకరించిన చంద్ర పదార్థాలను జెల్‌పాన్ సంచులలోచేసి, వాటిని గాలిలేని అల్యూమినియం పెట్టెలలో వుంచి భూమికి తెచ్చారు. వీటిని చంద్ర పరిశోధనా శాలలో గల శుభ్రచేయ యంత్రంలో శుద్ధిచేసిన తరువాత, శూన్యప్రదేశంగల యంత్రాలలో సంచులనుంచి శిలలను తొలగించి, వాటితోపాటు ఏవైనా వాయువులవు-పే వాటిని 'వర్ణమాలమాని' ద్వారా కనుకొని తినివేస్తారు. ఈ సమయంలోని చంద్రపదార్థ ఛాయాచిత్రములను వివిధ కోణాల నుంచి తీస్తారు. ఈ యంత్రంలోని ఒక సూక్ష్మవర్షిని కొంత శిలా భాగాన్ని పరిశీలిస్తుంది. తరువాత ఈ శిలల కొలతలను తీసుకొని వాటిని చిన్న చిన్న ముక్కలుచేసి వారవిర్భకమైన శూన్యపు పెట్టెలలో వుంచి ప్రయోగ కేంద్రంలోని వివిధ శాలలకు గొట్టాలద్వారా పంపుతారు. కొన్ని శిలలను దాని పరిశీలనార్థం శూన్యపు పెట్టెలలో నిలువ చేస్తారు.

పెట్టెలలో భద్రపరచబడిన శిలలు పంపకపు ప్రయోగశాలలలో ముఖ్యమైనవి— అయస్కాంత పరిశోధనశాల, రేడియేషను శాల, పదార్థ విజ్ఞాన పరిశోధనశాల, జీవపరిశోధనశాల. మొదటి రెండు శాలలలో శిలల అయస్కాంత శక్తిని, వికిరణ శక్తిని కనుగొంటారు. పదార్థ విజ్ఞానశాస్త్ర పరిశోధనశాలలో శిలల భారాన్ని కనుగొని, సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలించిన తరువాత ఛాయాచిత్రాలనుతీస్తారు. కొన్ని శిలలను జీవ మండలంలోని వివిధ వాయువులకు ఎక్స్‌పోజ్ చేసి, శిలలపై ఆయా వాయువుల ప్రభావాన్ని తెలుసుకొంటారు. తరువాత శిలలలోగల ఖనిజాలను, మూలకములను, ఎక్స్‌రే వివర్తన, ఇన్ఫ్రారెడ్ వర్ణపటములనును, వర్ణమాలమాని వంటి యంత్రాల సహాయమున కనుగొంటారు. జీవపరిశోధనశాలలో వివిధ తరగతుల జీవులపై (ఎలుకలు, పక్షులు, చేపలు, కీటకములు, మొక్కలు) చంద్రపదార్థ ప్రభావాన్ని కనుగొంటారు. ప్రయోగ నిమిత్తం కొన్ని శిలలను వివిధదేశ శాస్త్రజ్ఞులకు పంపుతారు. ఈ చంద్రపరిశోధన ఫలితాలు క్రింద ఇవ్వబడినవి.

భౌతిక పరిశీలనలు

చంద్రుని ఉపరితలంలో గల పదార్థాలను రెండు వరాలుగా విభజింపవచ్చు. అవి చంద్ర శిలలు, చంద్రధూళి. చంద్రశిలలు— చంద్రునిలోగల శిలలను భూమండలంలో అగ్ని పర్వత అవశేషాల (బసాల్ట్)తో పోల్చవచ్చు. సోమగాములు తెచ్చిన శిలలలో మిట్టరు పొడుపుల శిలలు కూడా కలవు. చంద్ర శిలలను మూడు తరగతులుగా విభజింపవచ్చును. అవి— సన్నటి కోశసహిత అగ్నిపర్వత స్ఫటిక శిలలు, మార్యమిక పరిణామంగల స్ఫటిక శిలలు, ఆఖరివి బ్రేనియాస్, మొదటి రకం శిలలు అగ్ని పర్వతాల నుంచి ఉద్భవించినవి. ఇవి పైరోక్సినిక్ అనే పదార్థంచే నిర్మింపబడినవి. ఈ శిలలను వాయుకోశాలు (గ్యాస్ కేవిటీస్) వుండుట వలన, ఇవి ద్రవమదార్థం నుంచి ఘనీభవించినవని చెప్పవచ్చును. ఈ శిలల ఉపరితలమందు 1.3 మిల్లీమీటర్ల వ్యాసంగల గుండ్రని, లేదా అండాకార బొరియలు కలవు. ఈ శిలల సాంద్రత 3.3 గ్రాములు / సెం. మీ.. రెండివరకమైన శిలలు గోధుమ వర్ణం కలిగి, అవిదిష్ట ఆకారముగల కోశములును కలిగి వున్నవి. ఈ శిలల సాంద్రత 3.2 గ్రా / సెం. మీ. మూడవ రకమైన బ్రెనిసూస్ శిలలు బూడిద వర్ణంలో వున్నవి. ఇందు సూక్ష్మమైనగా జగోళముల వంటి అమువులు కలవు. ఈ గాజు గోళములు సిలిక, ఇతర బేస్‌లతో సంయోగం చెందుటవలన ఏర్పడివుండవచ్చును.

ఈ శిలలన్నిటి ఉపరితలం మీద సూక్ష్మమైన గాజుగోళములచే కప్పబడిన సన్నటి బొరియలుకలవు ఈ శిలకు మూలలు, అంచులు లేకుండుట వలన చంద్రమండలంలో ఎరోడింగ్ జరగదని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

చంద్రధూళి— చంద్రధూళి యందు 50 శాతం సన్నని మిలమిలమెరిచే గాజుగోళములవంటి రేణువులు కలవు. ఈ రేణువులు ప్రకాశమునకు నిర్దిష్టమైన కారణములను శాస్త్రవేత్తలు చెప్పలేకున్నారు. ఒకటి లేక మూడు సంవత్సరాలకితం సూర్యకిరణ ప్రకాశశక్తి ఇప్పటికన్న చాలా ఎక్కువగా వుండుటవలన ఈ రేణువులు ఆ ప్రకాశశక్తిని గ్రహించి మెరిసే గుణమును అలవరచుకొన్నాయని డాక్టర్ థామస్ గోల్డ్ (కర్నల్ వి. వి.) తెలియజేశారు. ఈ రేణువులు ధార్మికశక్తి కలవని కనుగొన్నారు. చంద్రధూళికి అంటుకొనే (కోహెషన్) స్వభావం కలదు. ఈ దూళి యందు కొన్ని వాయువులను కనుగొన్నారు. ఈధూళి సాంద్రత 1.5 గ్రా/ సెం. మీ.

రసాయనిక పరిశీలనలు

భూమికి, చంద్రునికి రసాయనిక నిర్మాణంలో సామ్యమున్నా, ఖనిజాలు, మూలాల విషయంగా బాల భేదాలు కలవు. శాస్త్రజ్ఞులు వివిధ పద్ధతుల ద్వారా (స్పెక్ట్రోస్కోపిక్ పరీక్షలు, ఎలక్ట్రోమైక్రోప్రోబ్ అనాలిసిస్ మొదలైనవి) వివిధ రకాలైన మూలకములను, ఖనిజములను చంద్ర పదార్థంలో కనుగొన్నారు. చంద్ర పదార్థాలలో ముఖ్యమైన సుమారు 25 మూలకములు వాటి సంయోగ పదార్థములు కలవు. వీటిలో అతిముఖ్యమైనవి సిలికాన్, అల్యూమినియము, ఇనుము, సున్నము, నికిలు, ఇనడియము, ఇరిడియము (ఇవి ఎక్కువ పరిమాణములో కలవు) ప్లాటినము, సోడియము, జెర్కోనియము: మాంగనీసు, యూరేనియము మొదలగునవి (ఇవి తక్కువ శాతంలో కలవు) కొన్ని జడ వాయువులు (నియాను, హీలియము వంటివి) కూడా కలవు. చంద్రునిలో రేడియోధార్మిక మూలకములు (యురేనియం వంటివి) పరిశ మృత్తికలు (Rare earths) ఎక్కువగా కలవు. చంద్రునిలో హైడ్రోక్లోరిక్ ఆంపరేవదు గల మూలకములు (ఉ॥ కోమియము, యట్రీయము, జెర్కోనియము) ఎక్కువగాను, లో మెల్టింగ్ ఆంపరేవదుల మూలకములు (ఉ॥ బిస్మత్, లెడ్, సోడియము) తక్కువగాను కలవు. ఈ పరిస్థితి మండలమునకు వ్యతిరేకము. చంద్రునిలో క్లినోపైరాక్సిన్, కాల్సిక్ పాడియోక్లాస్, ఇల్‌మినైట్ వంటి ఖనిజములు ఎక్కువగాను అనార్థోసైట్, అలునార్ వంటి ఖనిజములు తక్కువగాను కలవు. చంద్రునిలో ఎటువంటి హైడ్రేటెడ్ మూలకములుగాని, అంగారక పదార్థములు కావి లేవు.

భూమికి, చంద్రునికి రసాయనికంగా కొంత సామ్యం వున్నప్పటికి చాల భేదాలు వుండడంవలన చంద్రుడు భూమి నుంచి విడివడ్డాడనే సిద్ధాంతము బలహీనమవుతున్నది. దీన్ని "పుత్రికా సిద్ధాంతం" అంటారు ఇప్పటి పరిశోధనలు సోదరీ సిద్ధాంతానికి అనుకూలంగా వున్నాయి. ఏది ఏమైనా శాస్త్రవేత్తలు పరిశీలించిన చంద్ర పదార్థాలు, చంద్రుని స్వభావాన్ని పూర్తిగా తెలియజేయలేవు. చంద్రునిలోని వివిధ ప్రదేశాలనుంచి గ్రహించిన చంద్ర పదార్థాలను పరిశీలించినప్పుడే చంద్రుని గూర్చిన నిర్దుష్టమైన సిద్ధాంతాలనువిజ్ఞానాన్ని రూపొందింపవచ్చును.

జీవ పరిశోధనలు

హైడ్రేటెడ్ పదార్థాలుకాని, అంగారక పదార్థాలు కాని చంద్రునిలో లేనందువల అక్కడ జీవులు లేవని నిర్ణయింపబడింది. చంద్రునిలో భూతకాలజీవ అవశేషములు (ఫాసిల్స్) కూడా లేవు. చంద్రధూళి జీవులపై ఎటువంటి అవాంఛనీయమైన ప్రభావాన్ని చూపలేదు. కొన్ని మొక్కలు చంద్రధూళిలో మొలకెత్తి సమృద్ధిగా పెరిగినవి. జీవులు చంద్రధూళికి ఎటువంటి ప్రతికూలతను చూపలేదు.

ఇప్పటి చంద్ర పరిశోధనలు శాస్త్రజ్ఞుల సిద్ధాంతాలకు ఆనకట్టలు వేసినవి. మునుపు రూపొందించిన సిద్ధాంతములంపలి అనుమానాలు తీరుబాయను కొన్నారు కాని, అవి ఇంకా ఎక్కువైనవి ఈ పరిశోధనలతో. చంద్ర మండల విభిన్న ప్రదేశముల నుంచి, వివిధ లోతులనుంచి గ్రహించిన పదార్థములను పరిశీలించినప్పుడే చంద్రుని గూర్చి ఖచ్చితంగా తెలుసుకొనవచ్చును. ప్రస్తుతం రెండు ప్రదేశముల నుంచి గ్రహించిన చంద్ర పదార్థాలను పరిశీలించుట వలన, శాస్త్రజ్ఞులు ఖచ్చితమైన సిద్ధాంతాలను, విజ్ఞానాన్ని ఇవ్వలేకున్నారు. భావి చంద్రలోక యాత్రలు ఈ అడ్డంకులను తొలగించగలవని ఆశించవచ్చును.

—టి. పద్మనాభరెడ్డి

ఉపఎన్నికలలో సాత కాంగ్రెసు ఓటమి

దర్యాప్తు జరపనున్నట్టు మైసూర్ పి. సి. సి. అధ్యక్షుని ప్రకటన

బెంగుళూరు, మే 12— మైసూర్ అసెంబ్లీకి ఇటీవల జరిగిన మూడు ఉపఎన్నికలలో ఓటమికి గల కారణాలను గురించి నియోజకవర్గం వారిగా దర్యాప్తు జరపగలమని మైసూర్ ప్రదేశ్ ప్రతిపక్ష కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ నాగప్ప అల్వా నే డిక్కడ చెప్పారు.

అదేవిధంగా కౌన్సిల్‌కు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలను గురించి కూడా దర్యాప్తు జరపగలమని అయన చెప్పారు.

శ్రీ నాగప్ప అల్వా పత్రికలవారితో మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఎన్నికలపై క్షుణ్ణంగా దర్యాప్తు జరిపిన పక్షంలో అవి బలహీనతలను అధిగమించడానికి తోడ్పడగలదని చెప్పారు.

ఉప ఎన్నికలలో అధికార కాంగ్రెసు విపరీతంగా విదేశీ డబ్బును వినియోగించినదని అయన ఆరోపించారు.

ఈ దర్యాప్తువల్ల అధికార కాంగ్రెసు ఏ నియోజకవర్గం ఎంత మొత్తం విదేశ డబ్బు వినియోగించినది స్పష్టం కాగలదని డాక్టర్ అల్వా వెల్లడించారు.

ప్రీవీపర్సుల రద్దుకు బిల్లు ప్రతిపాదన

కొత్త కాంగ్రెసు ఎం. పి. లకు శ్రీ రఘురామయ్య విప్

న్యూఢిల్లీ, మే 12— రాజ్యాంగం 24 వ సవరణ బిల్లును సోమవారం ప్రతిపాదించనున్న దృష్ట్యా సభ్యులందరూ సభకు హాజరుకావాలని అధికార కాంగ్రెసుపార్టీ చీఫ్ విప్ శ్రీ కొత్త రఘురామయ్య తమ పార్టీ సభ్యులకు విప్ జారీచేశారు.

మాజీ సంస్థానాధీశుల ప్రీవీపర్సులను, ప్రత్యేక సౌకర్యాలను రద్దుచేయడానికి ఉద్దేశించిన బిల్లును హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ సోమవారంనాడు లోకసభలో ప్రవేశపెడతారు.

పార్టీ సభ్యులకు శ్రీ రఘురామయ్య పంపిన సర్క్యులర్‌లో బిల్లును ప్రతిపాదించినప్పుడు సభలో ఓటింగు జరగవచ్చునని, అందువల్ల సభ్యులు తప్పకుండా సభకు హాజరై ప్రభుత్వాన్ని బలపరచాలని కోరారు.

బి. సి. ఎస్. ఉద్యోగుల ప్రత్యేక సౌకర్యాల రద్దుకు శ్రీ మధులిమాయే బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ఎర్పడినటు వంటి పరిస్థితి తిరిగి ఏర్పడకుండా నిరోధించడానికి అధికార కాంగ్రెసు వారి కృషి చేస్తున్నది. ఆ బిల్లును ప్రభుత్వం బలపరచినప్పటికి దాని ఆమోదానికి అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లభించలేదు.

'సమాజంలో పెద్ద మార్పు లేనిదే ప్రాథమిక హక్కులకు రక్షణ లేదు'

మంగుళూరు సభలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఉద్ఘాటన

మంగుళూరు, మే 12— "ఆశాజనకమైన లక్ష్యాలతో మూడిన విప్లవం ఈనాడు దేశంలో ప్రజలితమై వున్నదని, ప్రజల ఈ పురోగమనంలో ఏ శక్తి అవాంతరం కల్పించ జాలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ పేర్కొన్నారు.

మంగుళూరు మున్సిపల్ కౌన్సిల్ తనకు చేసిన సన్మానానికి శ్రీ గిరి ప్రత్యుత్తరమిస్తూ, సమగ్రమైన, ఉన్నతమైన జీవనం కావాలన్న మన ప్రజల అభ్యర్థనను నిలుపవలింజాలరని, మన సమాజంలో తీవ్రమైన మార్పుతప్ప మరేదీ రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులను రక్షించజాలదని ఉద్ఘాటించారు.

ప్రజాస్వామిక మార్గాలద్వారా ఇవ్విధమైన సోషలిస్టు తరహా సమాజాన్ని నెలకొల్పుదానికి మనం వాగ్దానం గైకొన్నాం. అయితే, అత్యంత క్లిష్టమైనకాలం మన ముందున్నది. అందుచేం దక్కతతో కృతనిశ్చయంతో ఆశావహమైన దారాలతో భవిష్యత్తును ఎదుర్కోవాలి అన్నారు రాష్ట్రపతి

గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు ఇతరుల కంటె తమ అవసరాలను, విధులను హెచ్చుగా అవగాహన చేసుకోగల దృష్ట్యా ప్రణాళికలు గ్రామస్థాయినుంచి ప్రారంభించాలన్నారు.

"నాకు ఇచ్చిన బాధ్యతలు దేశసేవకు అవకాశాన్ని కల్పించాయి"

మంగుళూరు, మే 12— తనకు ఇచ్చిన గౌరవాలు, బాధ్యతలు దేశసేవ చేయడానికి మంచి అవకాశం కల్పించాయని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నిన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడికి 45 మైళ్ళ దూరాన గల ధర్మస్థల దేవాలయం సమీపాన శ్రీ బాహుబలి పోర్టు శంకుస్థాపన చేసిన తర్వాత ప్రసంగిస్తూ, తానొక సామాన్య కార్యకర్తనని, జాతి శ్రేయస్సుకు తగ్గ కార్యక్రమాలతో కృషి చేయగలనని, గత అయిదు దశాబ్దాలుగా ఇవేవిధమైన కృషి చేస్తున్నానని చెప్పారు. లోగడ చేపట్టిన పనులన్నీ దేశసేవకు తోడ్పడినాయని అయన పేర్కొన్నారు.

ధర్మస్థల పుణ్యక్షేత్రాన్ని గురించి పేర్కొంటూ, ఇది శాంతియుతమైన స్థలమని, యాత్రాకేంద్రంగా అభివృద్ధి చేయవచ్చునని సూచించారు.

ప్రాజెక్టువారి పాలు

పాల ప్రాజెక్టు వారు ఎంపిలేచేసే పాలు ఈమధ్య చాలా అధ్వాన్నంగా వుంటున్నాయి.

పాలు దిరి లేకపోవడం, వెన్న లేకపోవడం, నీళ్ళగా, దారి బలం తగినవని సీసాలలోని పాలను చూడగానే ప్రతివారు తెలుసుకోగలరు.

ప్రాజెక్టు అధికారులు పాలను పిడుదిలచేసేముందు పరీక్షచేసి సుమారు 4-5 శాతం పోషక పదార్థాలయినా వుండేటట్టు చూడవలసినదిగా కోరుతున్నాను.

బోన్‌మిల్క్ ధరను కొద్దిగా తగ్గించవచ్చు.

నేతిని కూడా అందరకు కావలసినంత అమ్మే పద్ధతిని చూడవలసివున్నది

పాలపొడిని, పిల్లవాడిని బజారులో సీల్డ్ డబ్బాలలో అమ్మించవలసినదిగా అధికారులను కోరుతున్నాను.

కొర్రపాటి సత్యనారాయణరావు,
కార్యదర్శి, రాష్ట్ర పాలు-పాలపదార్థాల వినియోగదారుల సంఘం, విజయవాడ-2

వివిధ జిల్లాలకు రాష్ట్ర సంకేమనిధి విరాళం

రు. 8.91,000 మంజూరు చేసినట్టు కార్యదర్శి వెల్లడి

హైదరాబాద్, మే 12— ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి, ప్రసూతి, శిశు సంక్షేమ కేంద్రాల నిర్మాణానికై వివిధ జిల్లా కమిటీలు సంక్షేమ సంస్థలకు ఈ కింది పేర్కొన్న మొత్తం ఎకమిది లక్షల 91 వేల రూపాయల విరాళాన్ని ఇచ్చినట్టు సంక్షేమనిధి గౌరవ కార్యదర్శి శ్రీ రాజారావు వి. హరిప్రసాద్ తెలియజేశారు.

అదిలాబాద్: రు. 55 వేలు. అనంతపురం: ఎదివేలు. కడప: 11 వేలు. తూర్పు గోదావరిజిల్లా: రు. 23 వేలు. హైదరాబాద్ జంటనగరాలు: రెండు లక్షల 14 వేల అయిదు వందలు. కరీంనగర్: లక్షఅరవై వేలు. ఖమ్మం: లక్ష రూపాయలు. కృష్ణా: ముప్పయివేలు. కర్నూలు: లక్ష ఇరవై వేలు. మహబూబ్‌నగర్: ఇరవై వేలు: నల్లగొండ: లక్ష అయిదువేలు. పశ్చిమ గోదావరి జిల్లా: పన్నెండువేల అయిదు వందలు. విశాఖపట్నం: ఇరవై వేలు. శ్రీకాకుళం: అయిదువేలు.

ఇవే కాకుండా, మానసిక రోగపీడితులైన బాలలకు ఒక మినీ బస్సును, సంబంధిత వైద్య సంస్థ, యువజన సంక్షేమ కార్యక్రమాలకు ఒక వ్యాన్‌ను, జంటనగరాలలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాల సీసాలు సప్లయిచేయడానికి మరొక వ్యాన్‌ను సంక్షేమ నిధి మంజూరుచేసింది.

తుంబా కేంద్రం నుంచి 77 రాకెట్లు ప్రయోగం

1969 ఏప్రిల్ నుంచి 1970 మార్చి వరకు

న్యూఢిల్లీ, మే 12— తుంబా రాకెట్ కేంద్రం నుంచి 1969 ఏప్రిల్ నుంచి 1970 మార్చివరకు 77 రాకెట్లు ప్రయోగించినట్టు అణుశక్తిశాఖ వర్గాలద్వారా తెలుస్తున్నది.

వీటికి అయిన మొత్తంఖర్చు దాదాపు 23 లక్షల రూపాయలు.

ఎగువ వాతావరణస్థితిని శాస్త్రీయంగా పరిశోధించడానికి స్వదేశ నిర్మిత రాకెట్ల సీరీస్‌ను అంచనా వేయడానికి ఈప్రయోగాలు జరిపారు.

కేరళలో ప్రస్తుతం అనులలో వున్న అరు బొమ్మల రేవనను కొంతకాలం వరకు తగించే ప్రశ్నలేదని ఆహార మంత్రి శ్రీ జాకబ్ చెప్పారు.

విజయవాడ పాతబస్తీలో మంచినీటికి కటకట

బిందెడు నీరు పావలాకు అమ్ముతున్న వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 12— కృష్ణానదికి ఒడునే వున్న విజయవాడ పట్టణంలో మంచి నీటికి ఎద్దడి ఏర్పడింది.

పాతబస్తీలోని 6,7,11,12,13 14 వార్డులకు గత నాలుగు రోజుల నుంచి మంచినీటి సరఫరా నిలిచిపోయినది. పైపుల నుంచి ఒక్క నీటిబొట్టయినా పడడం లేదు.

త్రోపుడు బళ్ళమీద డ్రమ్ములతో కృష్ణా నదినుంచి మంచినీటిని తెచ్చుకుంటున్నారు. నదికి దూరంలోవున్న గృహస్థులు దగ్గరలోవున్న బావులకువెళ్ళి నీరు తెచ్చుకుంటున్నారు.

త్రోపుడుబండిలో రెండు డ్రమ్ముల నీరు తేవడానికి మొత్తంమీద అయిదు రూపాయలు అవుతున్

కాంగ్రెసులో సిద్ధాంత పరమైన విభజన

పూర్తికావడానికి ఇంకా కొంత కాలం పడుతుందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, మే 11—

కాంగ్రెసు పార్టీలో ఏర్పడుతున్న సిద్ధాంతపరమైన విభజన పూర్తికావడానికి ఇంకా కొంతకాలం పట్టవచ్చునని కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

ఇక్కడి ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ, చీలిక తరువాత కూడా తమ పార్టీలో కొన్ని వైరుధ్యాలున్నాయన్నమాట నిజమేనని, అయితే ఈ విభేదాలు త్వరలోనే సమసిపోగలవన్న విశ్వాసం తన కున్నదని అయన పేర్కొనగలరన్నారు.

ప్రతిపక్ష కాంగ్రెసుతో సమైక్యత అవకాశాలు ఏమాత్రం లేవని అయన స్పష్టం చేశారు. తమ రెండు పార్టీల మధ్య విభేదాలు విధానాల అమలుకు సంబంధించినవని. అందువల్ల ఐక్యత ఇక ఏమాత్రం సాధ్యం కాదని అయన పేర్కొన్నారు.

తాను రెండు పదవులను ఒకే సారి నిర్వహిస్తూ వుండడం, దానిపై యంగ్‌టర్క్స్ విమర్శ మొదలైన అంశాలకు సంబంధించిన ప్రశ్నలకు జవాబివ్వడానికి అయన తిరస్కరించారు.

జాతీయతా భావం, సెక్యులరిజం సోషలిజం, ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసంగల పార్టీలతో సహకరించడానికి తమ పార్టీకి ఇష్టమేనని అయన చెప్పారు. అయితే, ఈ నాలుగు అంశాలపై విశ్వాసంగల పార్టీలు తక్కువ అని అయన అన్నారు.

కాంగ్రెసులో చీలికకు దారితీసిన సంఘటనలను గురించి సర్మొహమాటంగా వివరిస్తూ అయన ఇంకా ఇలా అన్నారు:

"పరిస్థితి మన హస్తాల్లో, భిన్న అభిప్రాయాలు కలిగిన నాయకులతో కాంగ్రెస్ మొదట స్వాతంత్ర్యసాధన, ప్రధాన లక్ష్యంగా ఏర్పడింది. స్వాతంత్ర్యానంతరం సహజంగానే అది రాజకీయ పార్టీగా మారింది. వారిలో విభేదరేఖలవాటు చేరారు, ఆదర్శాలు వల్లించేవారు, సిద్ధాంతాలు ప్రకటించేవారు. స్వార్థ ప్రయోజనాలు తీర్చుకొనేవాడు, పలువురు పార్టీలో వుంటూ వచ్చారు. అయితే, విధానాల అమలు సమస్య వచ్చేటప్పుడికి వీరిలో తీవ్ర విభేదాలు వచ్చాయి.

"పార్టీ చీలికకు ప్రధాన కారణం విధానాల అమలు గురించిన సమస్యే. అయితే, చీలిపోయిన తరువాత మీ పార్టీలో పైదర్శాలు లేవా అంటే లేవని చెప్పలేను పార్టీల్లో మార్పు వస్తున్నది. సిద్ధాంతపరమైన విభజన జరుగుతున్నది."

బి. సి. ఎస్. ఆఫీసర్ల హక్కులకు సంబంధించిన శ్రీ మధులిమాయే బిల్లు లోకసభలో ఓడిపోవడానికి అధికార కాంగ్రెస్ సభ్యుల తిరుగుబాటు కాని క్రమశిక్షణా రాహిత్యం కాని కారణం కాదని అయన అన్నారు. ఓటింగ్ ఆరోజు కాక, ఏదో ఒక ప్రత్యేక సమయంలో జరుగుతుందని కొందరు సభ్యులు పొరపాటు పడడమే దానికి కారణమని అయన చెప్పారు.

ప్రివీపర్సుల బిలు వాల్ మెంటు ఆమోదం పొందడానికి తగిన బలం కాంగ్రెసుకు వున్నదని అయన విశదపరచారు.

గుజరాత్, ఒరిస్సాలలోని ప్రభుత్వాలు ఎప్పుడు పతనం కాలవో చెప్పగలరా అని ప్రశ్నించగా, తాను ప్రభుత్వాలను కూల్చడానికే ఉద్యమం చేపట్టలేదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

మరికలహాల పట్ల అయన తీవ్ర అందోళన వ్యక్తపరచారు.

"బందరులో చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పాలి"

సన్మానసభలో శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, మే 11 — బందరు పట్టణ సర్వతోముఖ వికాసానికి, అభివృద్ధికి అందరు ముందుకు వచ్చి చిన్నతరహా పరిశ్రమలను ప్రారంభిస్తే అవి అనతికాలంలోనే పెద్ద తరహా పరిశ్రమలు కాగలవని రాజ్యసభ సభ్యులు శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఉద్బోధించారు.

శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా వారికి కృష్ణాజిలా వాణిజ్యమండలి, సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్, రోటరీక్లబ్, టైస్‌మిల్లర్లు, మర్చంట్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో సన్మానం జరిగినది.

పెద్దలు, అధికారులు, అభిమానులు సన్మాన సభకు అసంఖ్యాకంగా హాజరైనారు.

పారిశ్రామికంగా బందరు పట్టణం ముందుకు వస్తేతప్ప అభివృద్ధికి హోదుకో లేదు. పరిశ్రమల నిర్వహణకు ప్రభుత్వమును, బ్యాంకులను, కార్పొరేషన్లను వినియోగించుకోవాలని శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ సూచించారు.

సినీ ఎగిబిటర్స్ అసోసియేషన్

శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్‌ను సినీ ఎగ్జిబిటర్సు అసోసియేషన్ సన్మానించినది. కృష్ణా జిలోర్ టాకీసులో జరిగిన సన్మానసభకు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కోట రామబ్రహ్మం అధ్యక్షతవహించారు.

శ్రీ పాలకుర్తి వెంకటరావు శ్రీ ప్రసాద్ దాదాపు సన్మాన పత్రం చదివి సమర్పించారు.

శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్ తమకు జరిగిన సన్మానమునకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

"ఆంధ్రప్రదేశ్‌లో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందలేదు. ఉమ్మడి రాష్ట్రంగా వున్నప్పుడు మద్రాసు సినిమా పరిశ్రమకు కేంద్రమైనది. ప్రముఖ నటులు పద్మశ్రీ నాగేశ్వరరావు ఆంధ్ర రాష్ట్రంలో సినీ పరిశ్రమను అభివృద్ధిపర్చడానికి ఒప్పుకోకపోవడం హైదరాబాదుకు తరలిరావడం. కాని మద్రాసులో ఇంతవరకు, హైదరాబాదు రాలేదు. మన రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందితే ప్రభుత్వమానకుకూడా లాభించగలదు. అనతికాలంలోనే ఆంధ్ర రాష్ట్రంలోకూడా సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందగలదు" అని శ్రీ కె.ఎల్ ఎన్. ప్రసాద్ ఆశాభావం వ్యక్తపర్చారు.

శ్రీ తటవర్తి తొలుత స్వాగతం చెప్పారు. శ్రీ దింటుకుర్తి అచ్యుతరావు వందన సమర్పణం చేశారు.

రోటరీక్లబ్ సన్మానం

స్థానిక రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పురమందిరంలో శ్రీ కె. ఎల్. ఎన్ ప్రసాద్‌కు సన్మానం జరిగినది. క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎల్. పి ఎస్. పాండురంగారావు సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ ప్రసాద్‌ను సభకు పరిచయం చేశారు.

కృష్ణాజిలా వాణిజ్యమండలి, రోటరీక్లబ్‌లు సంయుక్తంగా శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్‌ను సన్మానించాయి.

మండలి అధ్యక్షుడు శ్రీ ముసునూరి జగన్నాథరావు సన్మాన పత్రాన్ని చదివి శ్రీ ప్రసాద్‌కు సమర్పించారు. పారిశ్రామికంగా బందరు పట్టణాన్ని అభివృద్ధి పరచాలని. ఓడరేవు అభివృద్ధికి కేటాయించిన ధనాన్ని ఖర్చు చేయించాలని ఎల్.ఐ.సి డివిజనల్ ఆఫీసు భవన నిర్మాణం త్వరిత గతిని జరగాలని శ్రీ ముసునూరి జగన్నాథరావు శ్రీ ప్రసాద్‌ను కోరారు.

శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ భారతీయ వాణిజ్యరంగంలో, బ్యాంకుల నిర్వహణలో చేసిన కృషిని శ్రీ శ్రీధరం నాయుడు పేర్కొన్నారు.

అసెంబ్లీ తరఫున శ్రీ టి. సూర్యప్రకాశరావు, జర్నలిస్టుల అసోసియేషన్ తరఫున శ్రీ మదూరి వెంకటసుబ్బారావు, బృందావన్ హోటల్ సేల్ మర్చంట్స్ అసోసియేషన్ తరఫున శ్రీ కాటేల్లి త్రిరామశాస్త్రి, శ్రీ మన్నయ్య శెట్టిగారు శ్రీ కె. ఎల్.ఎన్. ప్రసాద్‌కు పూలమాలాంకృతులు చేశారు.

శ్రీ ప్రసాద్ ప్రసంగం

రోటరీ క్లబ్, కృష్ణాజిల్లా వాణిజ్య మండలి సంయుక్తంగా ఇచ్చిన సన్మానము నకు శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్ కృతజ్ఞతను తెలుపుతూ శ్రీ ముసునూరి జగన్నాథరావు, శ్రీ వట్టిపల్లి రేవు అభివృద్ధికి సంబంధించిన మంత్రులను అధికారులను కలుసుకొని

(మిగతా 4 వ కాలంలో)

రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు ప్రతిపాదన

ప్రతిపక్షం నాయకుని అభ్యంతరం

న్యూఢిల్లీ, మే 11— రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు ప్రతిపాదనకు ప్రతిపక్షం నాయకులు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా లేవనెత్తిన అభ్యంతరాలను వైస్ చైర్మన్ అక్బర్ అలీ ఖాన్ నేడు త్రోసిపుచ్చారు.

ఈ సందర్భంలో వాడీవేడి వాదాలవలన బిల్లు ప్రతిపాదన దాదాపు గంటసేపు ఆలస్యమయింది.

మైసూరు కౌన్సిల్ ఎన్నికలలో పాత కాంగ్రెస్ విజయం

మొత్తం ఏడుసీటాలు కైవసం

షిమోగా, మే 11—మైసూరు శాసన మండలికి స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి జరిగిన ఎన్నికలలో ఏడు స్థానాలను ప్రతిపక్ష కాంగ్రెస్ గెలుచుకున్నది.

పాత కాంగ్రెసు అను స్థానాలలో విజయం పొందినట్లు కన్పిస్తోంది. ఎదవ స్థానమైన షిమోగా నియోజకవర్గంలో ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి.ఎస్. విశ్వనాథ్ పెద్ద మెజారిటీతో విజయం పొందారు.

ఆహారధాన్యాల దిగుమతి

వచ్చే సంవత్సరంతో స్వస్తి

న్యూఢిల్లీ మే 11—వచ్చే సంవత్సరం అంటే ఏ. ఎల్. 480 ఒప్పందం కింద అమెరికా నుంచి ఆహార ధాన్యాల దిగుమతికి స్వస్తి పరగగలదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు పునరుద్ఘాటించారు.

ప్రెస్ క్లబ్ సమావేశంలో అయన ఈ విషయం తెలియజేశారు.

అమెరికన్ సంస్థలపై నక్సలైట్స్ దాడి

కలకత్తాలో కొత్త కార్యక్రమం: 30 మంది ఉగ్రవాదుల అరెస్టు

కలకత్తా, మే 11 —

నాలుగు అమెరికన్ సంస్థలు నేడిక్కడ నక్సలైట్స్ దాడులకు గురి అయినవి. పోలీసులు 30 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు.

రెండు రోజుల విరామం తరువాత తమ కార్యకలాపాలను తీవ్రంగా ప్రారంభించిన నక్సలైట్స్ నేడు అమెరికన్ ఎక్స్‌ప్రెస్ కార్యాలయాన్ని చిందరవందర చేసివారు. వాన్ అమెరికన్ వైమానిక సంస్థ కార్యాలయం వద్ద అమెరికన్ పతాకాన్ని తగలబెట్టారు. న్యూయార్కులో చెందిన ఫస్ట్ నేషనల్ సిటీ బ్యాంకి కార్యాలయం, పోర్డ్ ఫౌండేషన్ కార్యాలయాల ముందు ప్రదర్శనలు జరిగాయి.

నేటి తెల్లవారుజామున కాలేజీ హాస్టల్స్‌పై జరిపిన దాడులలో బెంగాల్ పోలీసులు 13 మందిని అరెస్టుచేశారు. వీరిలో ముగ్గురు ప్రముఖ నక్సలైట్స్ అని తెలుస్తున్నది.

గూఢచారి వార్తల ఆధారంగా బాలీగంజ్ సైన్స్ కాలేజీ హాస్టల్, స్వర్ణమయీ పోస్టుగ్రాడ్యుయేట్ హాస్టల్‌పైన దాడి జరిపి ఈ అరెస్టులు చేసినట్లు పోలీస్ డిప్యూటీకమిషనర్ శ్రీ అనుపేముఖర్జీ చెప్పారు. ఈ సందర్భంగా తగినంత పేలుడు సామగ్రి, అమూల్యమైన డాక్యుమెంట్స్ కూడా దొరికినట్లు అయన చెప్పాడు.

అరెస్టయినవారిలో ప్రముఖ నక్సలైట్ విద్యార్థి నాయకుడు ప్రదీప్‌ఛారీ వున్నాడిట.

గౌరిలపైన మావో వివాదాలు వ్రాస్తుండగా మరి 12 మంది నక్సలైట్స్‌ను అరెస్టు చేశారు.

పోలీసులు ఇంతవరకు నగరంలో 822 చోట్లనుంచి ఉగ్రవాదుల పోస్టర్లు తొలగించినట్లు తెలుస్తున్నది.

మొదటి సంఘటన

ఉదయం ఎని గంటలకు డల్హౌసీ స్క్వేర్‌లోని అమెరికన్ ఎక్స్‌ప్రెస్ కార్యాలయంవద్ద దాదాపు 30మంది నక్సలైట్స్ గుమికూడారు. అందులో ఎనిమిది మంది ఆఫీసులోకి వెళ్ళి ఫర్నిచర్, టైపురైటర్స్ ఇతర పరికరాలను ధ్వంసంచేశారు. కొంతమంది నిప్పంటించి కొట్టినట్టు కూడా తెలుస్తున్నది. పోలీసులు వచ్చేలోపలే వారు పారిపోయారు.

అదే సమయంలో 25 మంది నక్సలైట్స్ న్యూయార్క్ ఫస్ట్ నేషనల్ సిటీ బ్యాంకి ఆఫీసుముందు ప్రదర్శనలు చేయడం ప్రారంభించగా, పోలీసులు వచ్చి వారిని చెదరగొట్టారు.

అక్కడి నుంచి నక్సలైట్స్ సమీపంలోని వాన్ అమెరికన్ వైమానిక సంస్థ కార్యాలయానికి వెళ్ళి రెండు అమెరికన్ పతాకాలను లాగుకొని వచ్చి తగులబెట్టారు. ఎదురుగా వున్న మైదానంలో గుమికూడి వుండగా పోలీసులు వచ్చి నలుగురిని అరెస్టుచేశారు.

మరొక నక్సలైట్స్ బృందం అదే ప్రాంతంలో పోర్డ్ ఫౌండేషన్ కార్యాలయం వద్దకు వెళ్ళి దాడిని మానివేయవలసిందిగా సిబ్బందిని వత్తిడిచేయడం మొదలుపెట్టారు. అయితే సమయానికి పోలీసులు రావడంతో వారిపోయారు.

అన్ని అమెరికన్ సంస్థల కార్యాలయాల వద్ద పోలీస్ బృందాలను ఏర్పాటుచేశారు.

స్కూల్ హెడ్మాష్టర్ అరెస్ట్

24 పరగణాల జిల్లానుంచి అందిన ఒక అధికార సమాచారం ప్రకారం మహేశ్వరం వద్ద ఒక స్కూల్ హెడ్మాష్టర్‌తో సహా ఏడుగురు నక్సలైట్స్‌ను పోలీసులు అరెస్టుచేసినట్టు తెలుస్తున్నది.

అక్కడి అధిక సంఖ్యలో మావో గ్రంథాలు వశపరుచుకున్నట్లు తెలియవచ్చింది.

పరీక్షలకు అంతరాయం

కలకత్తా యూనివర్సిటీ ప్రీమెడికల్ పరీక్షలకు విద్యార్థుల అల్లర్ల మూలంగా రెండు కేంద్రాలలో అంతరాయం కలిగింది.

నక్సలైట్స్‌కు అనుబంధమైన ఆల్.జి.కాలేజి వద్ద విద్యార్థులు ఎమర్జెన్సీ ప్రకటనను తగులబెట్టి తరగతుల నుంచి వాకౌట్ చేశారు.

మౌలాలా ఆజాద్ కాలేజి దగ్గిర కూడా ఇటువంటి సంఘటన జరిగింది.

అస్సాంలో నక్సలైట్ల అరెస్టులు

నిన్న దాదాపు జిల్లా రంగపారా, తంగ్లాలో 15 మంది అరెస్టుకావడంతో అస్సాంలో నక్సలైట్ కార్యకలాపాలలో సంబంధం వున్నదిన్న ఆరోపణపై గత మూడు వారాలలో అరెస్టయినవారి సంఖ్య 215 అయింది.

రంగపారా, తంగ్లాలలో దాడులు జరిపి పోలీసులు మావో సాహిత్యం వశపరచుకున్నట్టు అధికారుల వర్గాలద్వారా తెలిసింది.

బొంబాయి అంగ్ల దిన పత్రికకు బెదరింపు లేఖ

బొంబాయి, మే 11 — ఇక్కడి అంగ్ల దిన పత్రిక ఫ్రీ ప్రెస్ జర్నల్‌కు అందిన ఒక బెదిరింపు లేఖను గురించి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

"హెచ్చరిక" అనే శీర్షికతో వున్న ఆ లేఖలో అపీలులు ఎక్కడికక్కడ బాంబులు, మార్క్సిస్ట్-లెనినిస్ట్ వారి బొంబాయి కార్యాలయం నుంచి పంపబడిన ఈ లేఖలో ఎత్తిన నక్సలైట్స్ చర్యలను ఇలానే కొనసాగిస్తూ వున్నట్టయితే ఇక ఎంతో కాలం నిలవలేదు" అని వ్రాశారట.

సైగాన్ నౌకలు కంబోడియా రాజధానికి రాక

సైగాన్, మే 11—దక్షిణ వియత్నాం నౌకాదళం మెకాంగ్ నది ద్వారా కంబోడియా రాజధాని నాంఫెన్‌కు చేరింది.

అమెరికన్ నౌకలు మాత్రం నాంఫెన్‌కు రాలేదు.

అమెరికన్, దక్షిణ వియత్నాంకు చెందిన 140 నౌకలు మెకాంగ్ నది ద్వారా మొన్న శనివారంనాడు కంబోడియాలో ప్రవేశించాయి.

అమెరికన్ నౌకలు కంబోడియా భూభాగంలో 35 కిలోమీటర్ల దూరం వరకు వచ్చి నిలిచిపోయాయి. ప్రసిడెంట్ నిక్సన్ ఉత్తర్వు ననుసరించి ఈ నౌకలు ఇంత దూరం వచ్చాయి.

మద్రాసులో మే 16 వ తేదీన కాపిరి నదీజలాల సమస్యపై జరగనున్న అంతరాష్ట్ర సమావేశానికి తా హాజరుకానున్నట్టు కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మీనన్ ప్రకటించారు.

నక్సలైట్స్ అణచివేతకు కొత్త చట్టం

శీ చవాన్‌కు అధికారం అప్పగింత

న్యూఢిల్లీ, మే 11 పశ్చిమ బెంగాల్‌లోని నక్సలైట్స్ కార్యకలాపాలు అణచివేతకు వీలుగా కొత్త చట్టం తయారుచేసే ప్రయత్నం కొనసాగించవలసిందిగా కేంద్ర మంత్రివర్గం అంతరంగిక వ్యవహారాల కమిటీ హోం మంత్రి శ్రీ చవాన్‌కు అధికార మిచ్చింది.

బెంగాల్ రాష్ట్రంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం తిరిగి అమలుపరచడం వీలయినా కూడా పరిశీలించవచ్చునని ఒక సూచన చేశారు.

అత్యవసర ప్రాతిపదికపై చట్టంతయారు చేయవలసిన అవసరం వున్నదని కమిటీలోని అధిక సంఖ్యాకులు సూచించారు. బిల్లు తయారుచేయడానికి కేంద్ర హోం శాఖ బెంగాల్ హోం శాఖ కలిసి కృషి చేయాలని కూడా కమిటీ సూచించింది

ఈ బిల్లుకు తుదిరూపమిచ్చే ముందు హోం మంత్రి బెంగాల్‌పు చెందిన ఎం.పి ల సలహా సంఘంతో చర్చలు జరుపుతారు.

లోకసభలో కేంద్ర హోమ్‌మంత్రి ప్రకటన

స్పీకర్ చర్యపట్ల ప్రతిపక్షం నిరసన

న్యూఢిల్లీ, మే 11 మహారాష్ట్రలో మతకలహాలపై హోమ్ మంత్రి శ్రీ చవాన్ ప్రకటన చేయడానికి అనుమతించనందుకు నేడు లోకసభలో స్వతంత్ర, పి. ఎస్. పి., జనసంఘ్ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

స్పీకర్ చర్యపట్ల వారు నిరసన తెలిపారు.

తమ వాయిదా తీర్మానాల విషయం నిర్ణయించాలని శ్రీ వాజ్‌పాయ్, మహమ్మద్ ఇమామ్ శ్రీ నాథ్‌పాయ్‌లు కోరారు

అల్లర్ల విషయం సభకు తెలియజేయడం తన పని అని, అందుచేత ప్రకటన చేస్తున్నానని శ్రీ చవాన్ జవాబు చెప్పారు.

స్పీకర్ నిర్ణయం పట్ల ఆచార్య ఎన్. జి. రంగా కూడా తీవ్ర నిరసన తెలిపారు. సభకు సంబంధించిన కీలకమాలను వాటిందకపోతే వాటి వలన ప్రయోజనం ఏమిటి అని ప్రశ్నించారు.

హిమాచల్‌ప్రదేశ్‌లో పోలీసుల లాఠీచార్జి

నిషేధాజ్ఞలు ధిక్కరించి ఊరేగింపు జరిపినందుకు

మండి (హిమాచల్‌ప్రదేశ్) మే 12— ఎస్. జి. ఓల కోర్కెలను సమర్థిస్తూ, నిషేధాజ్ఞలను ధిక్కరించి జరిపిన ఊరేగింపుపై పోలీసులు మొన్న సాయంత్రం లాఠీచార్జి చేసి, బాష్పవాయువు ప్రయోగించడంవల్ల సుమారు 50 మంది వ్యక్తులు గాయపడ్డారు.

ఈ సందర్భంగా పోలీసులు మొన్న రాత్రి 50 మందిని అరెస్టు చేశారు. మరి కొందరికోసం పోలీసులు గాలిస్తున్నారు.

పోలీసులు. ఆ గుంపు సుమారు నాలుగు గంటలసేపు రాస్తా విస్తరుకున్నట్లు తెలుస్తున్నది అనేకమంది స్త్రీలుకూడా గాయపడ్డారు

రైల్వేల ఆర్థిక పరిస్థితిపట్ల ఆందోళన

బోర్డు చైర్మన్, ఫైనాన్స్ కమిషనర్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 11 —

రైల్వేల ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నదని, ఆందోళనకరంగా వున్నదని రైల్వేబోర్డు చైర్మన్, ఆర్థిక కమిషన్ కూడా నేడు పేర్కొన్నారు

రైల్వేలలో పొదుపు సాధించడానికి రెవిన్యూ ఆదాయం పెంచే వనరుల అభివృద్ధిని గురించి చర్చించడానికి ఏర్పాటు చేసిన రెండు రోజులపాటు జరిగే రైల్వే మండలాల చీఫ్ అక్కౌంటెంట్స్, ఆర్థిక సలహాదారుల సభలో వారు మాట్లాడుతూ హెచ్చరిక చేశారు.

కొత్త ట్రాఫిక్ వలన వస్తుందని ఆశించిన ఆదనపు ఆదాయం రాకపోవడం ఈ పరిస్థితికి ఒక కారణమని బోర్డు చైర్మన్ శ్రీ గంగూలి అన్నారు.

అయితే అన్ని రంగాలలోను రైల్వేల వ్యయం పెరగడం ఆందోళనకరంగా వున్నదని అయన అన్నారు.

1969—70 సంవత్సరంలో సాధారణ వర్కింగ్ వ్యయం బడ్జెటు అంచనాలకంటె 15 కోట్లు హెచ్చుగా వుండవచ్చునని, ఇందుకు కారణం మరమత్తులు (7.2 కోట్లు) ఇంధనం (6.2 కోటు), నష్ట పరిహారం చెల్లింపు మున్నగు పద్దులపై వ్యయం పెరగడమని అన్నారు.

హిమాచల్‌ప్రదేశ్‌లో పోలీసుల లాఠీచార్జి

నిషేధాజ్ఞలు ధిక్కరించి ఊరేగింపు జరిపినందుకు

మండి (హిమాచల్‌ప్రదేశ్) మే 12— ఎస్. జి. ఓల కోర్కెలను సమర్థిస్తూ, నిషేధాజ్ఞలను ధిక్కరించి జరిపిన ఊరేగింపుపై పోలీసులు మొన్న సాయంత్రం లాఠీచార్జి చేసి, బాష్పవాయువు ప్రయోగించడంవల్ల సుమారు 50 మంది వ్యక్తులు గాయపడ్డారు.

ఈ సందర్భంగా పోలీసులు మొన్న రాత్రి 50 మందిని అరెస్టు చేశారు. మరి కొందరికోసం పోలీసులు గాలిస్తున్నారు.

పోలీసులు. ఆ గుంపు సుమారు నాలుగు గంటలసేపు రాస్తా విస్తరుకున్నట్లు తెలుస్తున్నది అనేకమంది స్త్రీలుకూడా గాయపడ్డారు

మాజీ సంస్థానాధీశుల సమావేశం రద్దు

ప్రధానిలో ప్రస్తుతానికి చర్చలులేని దృష్ట్యా

న్యూఢిల్లీ, మే 12— వచ్చే 15వ తేదీన జరగవలసిన మాజీ సంస్థానాధీశుల సమావేశాన్ని రద్దుచేశారు.

ప్రివిపర్సులు, ప్రత్యేక హక్కుల రద్దు విషయం గురించి మాజీ సంస్థానాధీశుల ప్రతినిధులకు ప్రధాన మంత్రికి మధ్య మే 15 వ తేదీన చర్చలు జరుగుతున్నందువలన ఈ సమావేశాన్ని ఆ రోజున రద్దుచేశారు. ఆ చర్చలు ప్రస్తుతానికి జరగనందుకనుక ఆ సమావేశ ఏర్పాటును కూడా విరమించుకున్నారు.

ప్రస్తుత సూచనలనుబట్టి ప్రధాన మంత్రి, మాజీ సంస్థానాధీశుల మధ్య చర్చలు మరికొన్ని వారాలవరకు జరిగేవని తెలుస్తున్నది.

అయినప్పటికీ ప్రివిపర్సులను రద్దు చేయడానికి నీలుగా రాజ్యాంగ సవరణ బిల్లును వార్షమెంటు ప్రస్తుత సమావేశంలో పెట్టాలన్న ప్రభుత్వం నిర్ణయం యింకా అలాగేవుంది.

మే 18 వ తేదీన ఆ బిల్లును లోకసభలో ప్రవేశపెడతామని స్వతంత్ర పార్టీ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం తెలియజేసింది

మే 20 వ తేదీతో వార్షమెంటు సమావేశాలు ముగుస్తాయి.

ఢిల్లీలో అయిదుగురు సాధువుల అరెస్టు

గోహత్య నిషేధించాలని సత్యాగ్రహం చేసినందుకు

న్యూఢిల్లీ, మే 12— దేశం మొత్తంగా గోహత్యను నిషేధించాలని కోరుతూ వార్షమెంటు భవనం సమీపంలో నిన్న అయిదుగురు సాధువులు అరెస్టు అయ్యారు.

వారు శాంతియుతంగా ప్రదర్శన జరిపి, సత్యాగ్రహం చేశారు నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు పోలీసులు వారిని అరెస్టు చేశారు

ఈ ఆందోళన ప్రారంభించినప్పటి నుంచి ఇంతవరకు అరెస్టయినవారి సంఖ్య వీరితో కలిసి ఏడి అయింది

చక్కని విద్యను గరపలేని కొత్త విశ్వవిద్యాలయాలు

లోకసభలో మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు విమర్శ

పరీక్షల సంస్కరణ సమస్య పరిశీలనలో వున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, మే 12—

విశ్వవిద్యాలయాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని, కొన్ని విశ్వవిద్యాలయాలు చక్కని విద్యనుగరిపే స్థితిలో కూడా లేవని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ వి. కె. ఆర్ వి. రావు వెల్లడించారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (సవరణ) బిల్లును రాజ్యసభ ఆమోదించిన రూపంలో లోకసభలో ప్రతిపాదిస్తూ డాక్టర్ రావు ప్రసంగాన్ని నేను కూడా కొనసాగించాను.

కొత్త విశ్వవిద్యాలయాలను సమీయం చేయడం సాధ్యపడదని అయన అన్నారు. ఈ విషయంలో ప్రొఫెసర్ మధోక్ నివరణకు అయన ప్రాతికూల్యం వ్యక్తపరచారు.

విద్యార్థుల సంక్షేమం

ఈ సంవత్సరం విద్యార్థుల సంక్షేమ కార్యకలాపాలకు మూడు కోట్లు ప్రత్యేకంగా కేటాయించినట్లు అయన వెల్లడించారు. ఈ పద్దుగా సంవత్సరం కేటాయింపు వుండగలదని ఆశాభావాన్ని అయన వ్యక్తపరచారు.

ఉపాధ్యాయుల వసతి గృహాలకు ఈ సంవత్సరం నాలుగు కోట్లు వ్యయపరచినట్టు కూడా అయన వెల్లడించారు.

పరీక్షల సంస్కరణ

పరీక్షల సంస్కరణకు రాజకీయ ప్రాధాన్యతతోపాటు సాంఘికంగా ఆందోళనకరమైన సమస్యగా ఎదిగిణించవలసిన పరిస్థితి ఏర్పడినదని అన్నారు.

ఈ సమస్యపై యు.జి.సి కేంద్ర విద్యా సలహా సంఘం పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

విశ్వవిద్యాలయాల ఎదిపాలన వ్యవస్థలో విద్యార్థులకు ప్రాతినిధ్యములుగాచేసే ప్రతిపాదన విషయం ఒక కమిటీ అప్పచెప్పినట్టుగా అన్నారు. విద్యార్థులలో అలజడి విషయం పరిశీలనలో వున్నది.

సవరణ బిల్లు అమోదించిన తరువాత యు జి సి. సమగ్రమైన వ్యవస్థ కొలదని అన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (సవరణ) బిల్లును రాజ్యసభ ఆమోదించిన రూపంలో లోకసభలో ప్రతిపాదిస్తూ డాక్టర్ రావు ప్రసంగాన్ని నేను కూడా కొనసాగించాను.

కొత్త విశ్వవిద్యాలయాలను సమీయం చేయడం సాధ్యపడదని అయన అన్నారు. ఈ విషయంలో ప్రొఫెసర్ మధోక్ నివరణకు అయన ప్రాతికూల్యం వ్యక్తపరచారు.

విద్యార్థుల సంక్షేమం

ఈ సంవత్సరం విద్యార్థుల సంక్షేమ కార్యకలాపాలకు మూడు కోట్లు ప్రత్యేకంగా కేటాయించినట్లు అయన వెల్లడించారు. ఈ పద్దుగా సంవత్సరం కేటాయింపు వుండగలదని ఆశాభావాన్ని అయన వ్యక్తపరచారు.

ఉపాధ్యాయుల వసతి గృహాలకు ఈ సంవత్సరం నాలుగు కోట్లు వ్యయపరచినట్టు కూడా అయన వెల్లడించారు.

పరీక్షల సంస్కరణ

పరీక్షల సంస్కరణకు రాజకీయ ప్రాధాన్యతతోపాటు సాంఘికంగా ఆందోళనకరమైన సమస్యగా ఎదిగిణించవలసిన పరిస్థితి ఏర్పడినదని అన్నారు.

ఈ సమస్యపై యు.జి.సి కేంద్ర విద్యా సలహా సంఘం పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

విశ్వవిద్యాలయాల ఎదిపాలన వ్యవస్థలో విద్యార్థులకు ప్రాతినిధ్యములుగాచేసే ప్రతిపాదన విషయం ఒక కమిటీ అప్పచెప్పినట్టుగా అన్నారు. విద్యార్థులలో అలజడి విషయం పరిశీలనలో వున్నది.

సవరణ బిల్లు అమోదించిన తరువాత యు జి సి. సమగ్రమైన వ్యవస్థ కొలదని అన్నారు.

13 పంచాయతీల ఎన్నికలకు స్టేఉత్తర్వు

ఓటర్ల జాబితాలు సక్రమంగా లేవని వచ్చిన పిటీషన్లకు ఆంధ్ర హైకోర్టు అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 12—తమ పంచాయతీలలోని ఓటర్ల జాబితాల జాబితాన్ని సవరించకుండా, ఆ పంచాయతీల ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేయాలని కోరుతూ వచ్చిన కొన్ని రిట్ పిటిషన్లను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు అనుమతించింది.

పిటిషన్లు తమ తమ పిటిషనర్లు, తమ తమ పంచాయతీలలో ఓటర్ల జాబితాలు సవరించకుండా జరుగుతున్నవని పేర్కొన్నారు.

కొన్ని సందర్భాలలో ఆ పంచాయతీల ప్రస్తుత సర్పంచులు వేసిన పిటిషన్లు ఓటర్ల జాబితాలలో లేవని పిటిషనర్స్ పేర్కొన్నారు.

ఈ క్రింది పంచాయతీల ఎన్నికలను తాత్కాలికంగా నిలిపివేస్తూ హైకోర్టు ఉత్తరువు చేసింది

హైదరాబాద్ జిల్లా: అల్వాల్, పురి మామిడి. కరీంనగర్‌జిల్లా: ఆముదాలపల్లి, ని

బీహార్ ప్రజాసోషలిస్టు పార్టీలో చీలిక

లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ సూరజ్ నారాయణసింగ్ మరితొమ్మిదిమంది సస్పెన్షన్

పాట్నా, మే 12—

బీహార్ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం నిన్నరాత్రి ఇక్కడ ఆరు గంటలపాటు సమావేశమై లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ సూరజ్ నారాయణ్‌సింగ్, మరి తొమ్మిదిమందిని పార్టీనుంచి సస్పెండ్ చేసింది.

సమావేశానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ ఠాకూర్ రమావతిసింగ్ అధ్యక్షత వహించారు.

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి పోటీ కమిటీని ఏర్పాటుచేసినందుకు వారిని వెంటనే పార్టీనుంచి బహిష్కరించాలని జాతీయ కార్యవర్గానికి రాష్ట్ర కార్యవర్గం సిఫారసు చేసింది.

ఈ తీర్మానానికి రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని రాష్ట్ర పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు శ్రీ బసంత్ చంద్ర మోహన్ సమర్థించారు. శ్రీ సూరజ్ నారాయణ్‌సింగ్‌ను లెజిస్లేచర్‌పార్టీ నాయకత్వం నుంచి కూడా తొలగించారు.

సాధ్యమైనంత త్వరలో కొత్త నాయకుని ఎన్నుకొనవలసిందిగా పార్టీ శాసనసభ్యులకు నోటీసులు జారీచేసినట్టు శ్రీ ఠాకూర్ రమావతి పత్రికలవారితో చెప్పారు.

ఈ సమావేశానికి మొత్తం 24 మంది సభ్యులలో 17 మంది హాజరైనారు.

పార్టీ నుంచి సస్పెండ్ చేయబడిన మిగతా తొమ్మిది మంది సభ్యులు: శ్రీయుతులు షా లాల్ భారతి, ముక్తేశ్వర్ ప్రసాద్ సింగ్, బలభద్ర ప్రసాద్ సింగ్, నేలోరాయ్ సింగ్, గణపతి బాదారి, రామసుభగ్ సింగ్, శాకారిలాల్, యోగేంద్రనాథకార్, చంద్రేశ్వరి అజాద్.

సాగర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ మృతి

లోహార్, మే 12 సాగర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎం. పి. శర్మ నిన్న సాగర్‌లో మరణించారు. 65 సంవత్సరాల శ్రీ శర్మ రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శర్మ మృతికి సంతాపం వ్యక్తపరుస్తూ సందేశం పంపారు.

"ప్రతిపక్షాల సవాల్‌ను ఎదుర్కొనగలను"

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ దరోగారాయ్ ప్రకటన

హజారిబాగ్, మే 12—తన మంత్రివర్గం సుస్థిరంగా వున్నదనీ, అసెంబ్లీ సమావేశంలో ప్రతిపక్షాల సవాల్‌ను ఎదుర్కొనగలనని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ దరోగా ప్రసాద్ రాయ్ స్పష్టంచేశారు.

ప్రస్తుత మిశ్రమ మంత్రివర్గాన్ని కూలద్రోసి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని ఎవరూ కోరడంలేదని ఆయన పత్రికల వారితో చెప్పారు.

తన అనుయాయుల సంఖ్య నానాటికి పెరుగుతున్నదని తన ప్రభుత్వంలో చేరదానికి లోకతాంత్రిక కాంగ్రెసు కూడా నిర్ణయించుకొన్నదని శ్రీ దరోగారాయ్ చెప్పారు.

బీహార్ కాంగ్రెసువాదులకు జగ్‌జీవన్‌రామ్ సలహా

న్యూఢిల్లీ, మే 12— ముఖ్యమంత్రితో సామరస్యంతో వ్యవహరించవలసిందిగా బీహార్‌లో కాంగ్రెసువాదులకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ సలహా యిచ్చారు.

కమ్యూనిస్టుపార్టీ వత్తిడికి లొంగిపోవలదని కూడా ఆయన వారిని కోరారు.

ప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వాన్ని మార్చాలని బీహార్ ఎం.పి. లు, పి.సి.సి. కార్యవర్గ సభ్యులు శ్రీ జగజీవన్‌రామ్‌ను, ప్రధానిని కోరారు.

బీహార్ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వి.పి. శర్మ నిన్న పత్రికలవారితో మాట్లాడుతూ తాను పదవికి కట్టుబడి వుండే సమస్యలేదని చెప్పారు.

పలువురు నాయకుల అభ్యర్థించగా తాను ఈ పదవికి అంగీకరించానని ఆయన అన్నారు.

రాష్ట్రపతి ఎన్నికపై సుప్రీంకోర్టు తీర్పు

శ్రీ నిజలింగప్ప హర్షం

బెంగుళూరు, మే 12—భారత రాష్ట్రపతిగా శ్రీ వి.వి. గిరి ఎన్నిక సక్రమమేనని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప హర్షం వెలిబుచ్చారు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల వ్యాఖ్యానించవలసిందిగా పత్రికలవారు కోరగా "రాజకీయంగా ఎటి విభేదాలు వున్నప్పటికి భారత పౌరులుగా సుప్రీంకోర్టు తీర్పును ఎట్టి మినహాయింపులు లేకుండా ఆమోదించాలి" అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

శ్రీ గిరి ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా ఎన్నికైనారని, ఆయన నిర్వహిస్తున్న అత్యున్నత పదవిని అందరూ గౌరవించాలని కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు.

మీరు శ్రీ గిరికి అభినందనలు తెలియజేశారా? అని ప్రశ్నించగా నా హర్షాన్ని పత్రికల ద్వారా ఆయనకు తెలియజేయాలని భావిస్తున్నామని ఆయన బదులు చెప్పారు.

బాబూభాయి చినాయ్ అభినందనలు

సుప్రీంకోర్టు తీర్పుపై శ్రీ వి. వి. గిరిని అభినందిస్తూ ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ బాబూభాయి చినాయి ఒక టెలిగ్రాం పంపారు.

"నిజం నెగ్గింది"

జగ్‌జీవన్‌రామ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 12—రాష్ట్రపతి ఎన్నిక వివాదంలో సుప్రీంకోర్టు తీర్పుపై అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ వ్యాఖ్యానిస్తూ "నిజం నెగ్గింది" అని అన్నారు.

ప్రెస్‌క్లబ్ సమావేశంలో ఒక విలేకరి అడిగిన ప్రశ్నపై ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు.

శ్రీ కరుణానిధి అభినందనలు

శ్రీ గిరి ఎన్నిక సక్రమమైనదని సుప్రీంకోర్టు చెప్పిన తీర్పువల్ల ఆయనను అభినందిస్తూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఒక టెలిగ్రాం పంపారు.

శ్రీ గిరిని అభినందిస్తూ నాగభూషణ ముఖ్యమంత్రి హోకిషె సెమా కూడా టెలిగ్రాం పంపారు.

శ్రీ కొండా లక్ష్మణ్ అభినందనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 12— రాష్ట్రపతిగా శ్రీ వి. వి. గిరి ఎన్నిక సక్రమమైనదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పురస్కరించుకొని శ్రీ వి. వి. గిరికి తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ ఒక టెలిగ్రాం పంపారు.

తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనడంలో ఇకముందు ఎట్టి జాప్యం జరుగకుండా శ్రీ గిరి చూడగలరని తెలంగాణా ప్రజలు ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతి ఎన్నికలలో తెలంగాణా ప్రజా ప్రతినిధులు ఎట్టిచరుకులు లేకుండా శ్రీ గిరిని బలపరచిన విషయం శ్రీ లక్ష్మణ్ జ్ఞప్తికి చేశారు.

దేశంలో రాజకీయ పరిస్థితి

కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం సమీక్ష

న్యూఢిల్లీ, మే 12—కేంద్రమంత్రివర్గం అంతరంగిక వ్యవహారాల సంఘం నిన్న దేశంలో రాజకీయ పరిస్థితిని గురించి సమీక్షించింది.

ఎట్టిమబెంగాల్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టిన తర్వాత పరిస్థితిని గురించి వారు సమీక్షించారు.

అక్కడి శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపడినట్టు ఆ సంఘం అభిప్రాయపడింది. ఈ సందర్భంలోనే నక్సలైట్ కార్యకలాపాలను కూడా పరిశీలించారు.

బిల్లా భవనాన్ని స్వాధీనం చేసుకొనే సమస్య

1948 లో గాంధీజీ హత్య చేయబడిన న్యూఢిల్లీలోని బిర్లా భవనాన్ని ప్రభుత్వం గైకొనే సమస్యను గురించి కూడా అంతరంగిక వ్యవహారాల సంఘం చర్చించింది.

బిర్లా భవనం యజమానులకు, ప్రభుత్వానికి మధ్య జరిగిన సంప్రతింపులను గురించి కూడా వీరు పరిశీలించారు.

ఈ విషయమై 20 వ తేదీన ప్రభుత్వం లోకసభలో ఒక ప్రకటన చేస్తుంది.

జ్యోతిష్యంపట్ల శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిరాసక్తి

న్యూఢిల్లీ, మే 12— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి 1977 వరకు దేశానికి నాయకత్వం వహించగలరని మొన్న ఒక జ్యోతిష శాస్త్రవేత్త చెప్పిన జోస్యంపై వ్యాఖ్యానించవలసిందిగా శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను ఒక విలేకరి కోరగా, ఆయన నవ్వి జ్యోతిష్య శాస్త్రం తనకు తెలియదని, రాజకీయ జోస్యాన్ని గురించి మాత్రమే తనను ప్రశ్నించవచ్చునని అన్నారు.



హైదరాబాదులో జరిగిన ఆంధ్రప్రదేశ్ కార్మిక సలహా మండలి ఇరవై యవ సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ జి. సంజీవరెడ్డి

మెకాంగ్ ప్రాంతంలో గెరిల్లాల పలాయనం

లావోస్ సరిహద్దు సమీపాన అమెరికా శిబిరంపై ఉత్తర వియత్నామీస్ దాడి

దక్షిణ వియత్నాం, కంబోడియా ప్రభుత్వాల సేనలు సమష్టిగా నిన్న సాగించిన పెద్ద దాడి మూలంగా మెకాంగ్ నదికి పశ్చిమంగా వున్న వియత్కాంగ్ గెరిల్లాలు తిరోగమించుతున్నాయని తాజా వార్తలు తెలుపుతున్నాయి.

మెకాంగ్ నదిపై కీలకమైన పీక్‌లాంగ్ వంతెనను గత వారాంతంలో దక్షిణ వియత్నాం మెరైన్ సైనికులు కమ్యూనిస్టు సేనల నుంచి తిరిగి స్వాధీనపరచుకున్నారు.

నిన్నటి దాడితో కమ్యూనిస్టు గెరిల్లా దళాలు నదికి పశ్చిమ పార్శ్వాన వున్న దట్టమైన అడవిలోకి దక్షిణంగా ఎడి తిరోగమిస్తున్నట్టు అధికారులు ప్రకటించారు.

సాంపెన్‌కు 60 కిలోమీటర్ల దూరంలో వుంది పీక్‌లాంగ్ రేవు పట్టణం. వారం రోజులపాటు తమ అధీనంలోవున్న ఈ పట్టణాన్ని గెరిల్లాలు దారుణంగా దోచుకుతిన్నారని. పట్టణ ప్రజలను అడవిలోకి నెట్టారని వార్తలు తెలుపుతున్నాయి.

అమెరికా, సైగాన్ సేనలపై మరిన్ని దాడులకు గెరిల్లా సంస్థ విజ్ఞప్తి

హాంకాంగ్, మే 12—అమెరికా, సైగాన్ ప్రభుత్వ సేనలపై దాడులను తీవ్రతరం చేయవలసిందిగా వియత్కాంగ్ సైనికాధికారవర్గం తన సాయుధ గెరిల్లా దళాలను ఆదేశించినట్టు రేడియో హానోయ్ నిన్న ప్రకటించింది.

మూడు అంశాలు గల ప్రకటనను "దక్షిణ వియత్నాం ప్రజా విముక్తి సాయుధ దళాల" అధికారవర్గం జారీచేసింది. అమెరికా, దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైనికులపైన, వారి సైనిక కేంద్రాలపైన దాడులను ఆపేసమస్యలేదని ఆ ప్రకటనలో వుంది.

విముక్తి సేనలు శత్రుసేనలను భారీ నష్టాలకు గురిచేయడం భాయమని ఆ ప్రకటన చెప్పింది.

గెరిల్లా దళాలు తమ "విముక్తి మండలాలను" విస్తృత పరచాలని, దక్షిణ వియత్నాం గెరిల్లాదళాలు కంబోడియా, లావోస్ ప్రజా విముక్తి సేనలతో సహకరించి ముందుకు సాగాలని ఆ ప్రకటనలో వుందట.

వియత్కాంగ్ కట్టడాలు కనపడలేదట

లాంగ్‌బిన్, (దక్షిణవియత్నాం), మే 12—దక్షిణ వియత్నాంలోని వియత్కాంగ్ గెరిల్లా సేనలకు కేంద్రంగా వుంటున్న కంబోడియాలోని "ఫిష్‌హుక్" ప్రాంతాన్ని గెరిల్లా నిర్బంధ బాధేసేని వెళ్ళిపట్టేనని సైనికాధికారులు నిన్న ఇక్కడి చెప్పారు.

"ఫిష్‌హుక్" ప్రాంతంలో వియత్కాంగ్ కట్టడాలున్నాయని అనుకున్నారు. కాని ఇంతవరకూ అవేమీ కనబడడం లేదని అమెరికా సైనికాధికారులు తెలిపారు.

బహుశా ఈ ప్రాంతంలోని మంచి మార్పులాన్ని, తదితర పరికరాలను గెరిల్లా సైన్యం "ఫిష్‌హుక్"కు వాయవ్యంగావున్న ప్రాంతాలకు తరలించివుండవచ్చునని అనుకుంటున్నారు.

కంబోడియాకు సహాయపడతామని సైగాన్‌హామీ

సైగాన్ (దక్షిణ వియత్నాం), మే 12—భవిష్యత్తులో ఎప్పుడైనా సరే అవసరమైతే అమెరికా తోడులేకుండానే, కమ్యూనిస్టులను ఎదుర్కొనడానికి కంబోడియాకు దక్షిణ వియత్నాం ప్రభుత్వం సహాయం రాగలదని సైగాన్ ప్రభుత్వం అధ్యక్షుడు గుయెన్‌వాన్ థియూ నిన్న ప్రకటించారు.

"అవసరమైనంతకాలం మేము కంబోడియాలో కార్యకలాపాలు సాగిస్తూనే వుంటాం" అని ఆయన అన్నారు.

"బహుశా అప్పుడు తామిక తిరిగి స్థావరాలు నెలకొల్పలేమని కమ్యూనిస్టులకు తెలిసి వస్తుంద"ని ఆయన చెప్పారు.

కంబోడియాలో అమెరికా సైనిక చర్యలకు నిధులు

నిలుపుచేసే బిల్లుకు సెనెట్ సంఘం ఆమోదం

వాషింగటన్, మే 12—

భవిష్యత్తులో కంబోడియాలో భూబల, జల, ఆకాశమార్గాలలో అమెరికా సైనిక చర్యలకు అవసరమైన నిధులను నిలుపు చేస్తున్న బిల్లును అమెరికా సెనెట్ విదేశ సంబంధాల సంఘం నేడు అత్యధిక మెజారిటీతో ఆమోదించింది.

సైనిక పరికరాల అమ్మకాల బిల్లు క్రింద అమెరికా ప్రభుత్వ రక్షణశాఖకు వున్న స్వేచ్ఛను కూడా ఈ సంఘం పరిమితులు విధించింది.

అమెరికా విదేశాంగ విధానం, చర్యలను గురించి సెనెటర్లు జేమ్స్ ఈస్ట్‌లాండ్ పార్టీ నాయకులు ఎలిజెబెత్ చర్చ ఫలితంగా విదేశ సంబంధాల సంఘం ఈ నిర్ణయానికి వచ్చింది.

ఈచర్చలో ప్రధానంగా విదేశాలకు అమెరికా సైన్యాన్ని తరలించేందుకు ప్రెసిడెంటుకు వున్న రాజ్యాంగ సంబంధమైన అధికారాలు ప్రస్తావనకు వచ్చాయి.

కంబోడియా సేనలకు అమెరికా శిక్షణ గరపడానికిగాని లేదా అమెరికా సేనలు అక్కడి పోరాటంలో పాలొనేందుకు గాని నిధులు వెచ్చించరాదని కూడా సెనెట్ సంఘం ఆంక్షలు విధించింది.

భారీఎత్తున ఉత్తర వియత్నాం దాడులు

లావోస్ సరిహద్దు సమీపంలో

సైగాన్ మే 12— ఉత్తర వియత్నాం సైన్యాలు నిన్న లావోస్‌సరిహద్దుకు అయిదు మైళ్ళ దూరంలో వున్న "డాక్ పెక్" అనే అమెరికన్ స్థావరం వద్ద ప్రత్యేక దళాలపై పెద్దఎత్తున దాడి జరిపాయి.

కంబోడియాలో అమెరికా—దక్షిణ వియత్నాం సేనలసంయుక్తంగా దారుణప్రహారం వీచిన తరువాత ఇది చాల పెద్దదాడి అని దక్షిణ వియత్నాం సైనికాధికారి ఒకరు తెలిపారు.

సెంట్రల్ హైలాండ్స్‌లోని కోంటమ్ రాష్ట్రంలో వున్న ఈ శిబిరంపై దాడి జరిగినప్పుడు ఆత్మరక్షణార్థం అమెరికన్ విశాలు రెండుగంటలపాటు మోర్టార్లతో శత్రువులను ఎదుర్కొన్నాయి ఫలితంగా 55 మంది శత్రు సైనికులు చనిపోయారు.

ఈ శిబిరం సైగాన్‌కు 320 మైళ్ళ ఈశాన్యంగా వుంది.

కంబోడియాలో అమెరికా జోక్యం

ఢిల్లీ యువజన కాంగ్రెసు కార్యకర్తల నిరసన ప్రదర్శన

న్యూఢిల్లీ, మే 12-కంబోడియాలో అమెరికా జోక్యానికి నిరసనగా నిన్న సాయంత్రం బహాదుర్‌షా భవనంలోని అమెరికా సమాచార శాఖ కార్యాలయం ముందు ఢిల్లీ పి. సి. సి. కి చెందిన దాదాపు అయిదు వందల మంది కార్యకర్తల ప్రదర్శన జరిపారు.

ఈ ప్రదర్శనకు భారతీయ యువజన కాంగ్రెసు నాయకులు, పార్లమెంటు సభ్యులు అయిన శ్రీ శశిభూషణ్, శ్రీ పి. ఎం. సయీద్‌లు నాయకత్వం వహించారు.

ఈ సందర్భంలో పార్లమెంటు సభ్యులు అమెరికా సమాచార శాఖ కార్యాలయం ఉద్యోగికి ఒక మెమొరాండం సమర్పించారు.

అంతముందు రివల్యూషనరీ సోషలిస్టు పార్టీవారు కూడా ప్రదర్శన జరిపారు.

శ్రీ అర్జున్ అరోరా నిశిత విమర్శ

బొంబాయి, మే 12—కంబోడియాలో అమెరికా సైనిక జోక్యాన్ని యంగ్‌టర్క్ నాయకుడు శ్రీ అర్జున్ అరోరా విశదంగా విమర్శిస్తూ, అమెరికన్ పాలనం నానాటికి పెరుగుతున్నదని. ఇది ఇండియావంటి అభివృద్ధి చెందుతున్న దేశాల స్వాతంత్ర్యానికి కూడా ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు.

కంబోడియాలో అమెరికా సైనికులు

పారిస్‌లో వియత్నాం ప్రతినిధి ప్రకటన

పారిస్, మే 12— ఇండో-చైనాలో శాంతియత పరిష్కారం కావాలనుకుంటే ప్రెసిడెంట్ నిక్సన్ తన ప్రస్తుత విధానాన్ని మార్చుకోవలసి వుంటుందని, బలాధిక్యతా ధోరణిని మానుకోవాలని పారిస్ శాంతిచర్చలలో పాల్గొంటున్న ఉత్తర వియత్నాం నాయకుడు మాడమ్ బిన్ ప్రకటించారు.

సైగాన్‌పై వియత్కాంగ్ దళాల రాకెట్లు

సైగాన్, మే 12— సైగాన్‌పైకి వియత్నాం గెరిల్లాలు నిన్న రెండుసార్లు రాకెట్లు ప్రయోగించారు.

తైవాన్ ప్రధాన మంత్రి ఇక్కడికి వచ్చిన సందర్భంలో ఈ ఘటన జరిగింది.

ఒక రాకెట్ దక్షిణ వియత్నాం అధ్యక్షుని కార్యాలయం సమీపంలో పడింది. రెండవది ఒక మైలు దూరంలో సైగాన్ నది మీదుగా దూసుకువచ్చింది.

మూడవ రాకెట్‌ను కూడా ప్రయోగించినట్టే వుందని అధికారులు చెప్పారు.

నష్టాల వివరాలు ఇంకా అందలేదు.

ప్రవాస ప్రభుత్వ సంబంధాలు రద్దు

హాంకాంగ్, మే 12— కంబోడియా ప్రధాన ప్రభుత్వం నాయుడు, ప్రిన్స్‌నిహనాక్ నిన్న ఒక ప్రకటనచేస్తూ అమెరికాతో దౌత్య సంబంధాలను కంబోడియా త్రెంచివేసుకున్నట్టు ప్రకటించారు.

కంబోడియాపై బాంబులు వేయడం ద్వారా, ప్రజలను చంపడంద్వారా, దండయాత్రలద్వారా కంబోడియా సార్వభౌమాధికారాన్ని, తటస్థత్వాన్ని అమెరికా గౌరవించలేదని ఆయన అన్నారు.

మావోతో ఉత్తర వియత్నాం పార్టీ నాయకుని భేటీ

హాంకాంగ్, మే 12— ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు పార్టీ నాయకుడు లిదువాన్ చైనా వచ్చిన సందర్భంగా నిన్న చైర్మన్ మావో జేడుంగ్, రక్షణ మంత్రి లిన్ పియావోలు ఆయనకు స్వాగతం చెప్పారు.

ఆ సందర్భంగా ప్రధాని చౌ ఎన్-లై, చైనా సాయుధ దళాల అధినాయకుడు హువాంగ్ హుంగ్-షెంగ్‌లు కూడా వున్నారు.

మావోతో లిదువాన్ "సౌహార్దపూరితమైన స్నేహ" సంభాషణలు సాగించినట్టు నవ చైనా వార్తాసంస్థ తెలిపింది.

అమెరికాపై వియత్కాంగ్ ఆరోపణ

హాంకాంగ్, మే 12— కంబోడియాలో అమెరికా సర్వ సిద్ధంపక కాండను అమలుజరుపుతోందని వియత్కాంగ్ గెరిల్లాల రాజకీయ విప్లవ ప్రభుత్వం నిన్న నొక ప్రకటనలో ఆరోపించింది.

అమెరికా అనుసరిస్తున్న ఈ విధానానికి గురిఅవుతున్నవారు కంబోడియా పౌరులు. కంబోడియాలో నివసిస్తున్న చైనా, వియత్నాం పౌరులని ఆ ప్రకటనలో వుంది.

అయితే నిహనొక్ నాయకత్వాన కంబోడియా ప్రజలు ఫోటోలా అమెరికన్లకు వ్యతిరేకంగా లెచిపోరాడుతున్నారని ఆ ప్రకటన చెప్పింది.

కళ్యాణి సమీపంలోని ఒక గ్రామం దహనం

మహారాష్ట్ర మత కలహాల సందర్భంగా

కళ్యాణ్, మే 12— ఇక్కడకు సమీపంలోని మంకర గ్రామాన్ని అల్లరి మూకలు నిన్న తగులబెట్టాయి. ఒక బియ్యం మిల్లుకో సహా, నాల్గింట మూడువంతుల గ్రామం అ మంటలకు భస్మీపటలం అయ్యింది.

అల్లర్లు జరుగుతాయనే భయంతో పెక్కుమంది ఆ గ్రామం అంతకుముందే ఖాళీచేసి వెళ్ళిపోయారు. నష్టాల వివరాలు తెలియలేదు.

కళ్యాణికి సమీపంలోని నేటివల్లి గ్రామంలో కూడా నిన్న వన్నెండు ఇళ్లు పరశురామప్రీతి అయ్యాయి.

శాంతి స్థాపనకు రాజకీయ నాయకుల కృషి

బొంబాయి, మే 12—జలగామ్‌లో రాజకీయ పార్టీల నాయకులు, సంఘసేవకులు, శాంతికమిటీ సభ్యులు ఇతరులు, కల్లోలిత ప్రాంతాలలో పర్యటించి ప్రజలలో విశ్వాసం కలిగించడానికి ప్రయత్నిస్తున్నారు. అనేక మంది ప్రజలు తమ ఇళ్ళకు తిరిగివస్తున్నారు.

శ్రీ గుజ్రాల్ విచారం

శ్రీనగర్, మే 12—భివాండీ, ఇంరవోల్లో జరిగిన మతకలహాలు విచారకరమైనవని కేంద్ర సమాచార, ప్రసారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఆ సంఘటనలు ప్రతి భారతీయుణ్ణి సిగ్గుతోలవంచుకునేటట్టు చేస్తాయని ఆయన అన్నారు.

ఇక్కడి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, అటువంటి అల్లర్లు అరికట్టడానికి కేంద్రం ఎల్లప్పుడూ తక్షణం సహాయం చేసిందని శ్రీ గుజ్రాల్ తెలియజేశారు.

కొద్దిమంది దుండగుల చర్యవల్ల పసైక్యతా సాధిత ప్రయత్నాలు కుంటుపడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

దేశంలో సైనిక సంస్థలవంటి వాటిపై చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాచివేత విధానం అనుసరిస్తున్నాయని షేక్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యను ఆయన దృష్టికి తీసుకురాగా, ఆ అభిప్రాయంతో తాను ఏకీభవించనని శ్రీ గుజ్రాల్ అన్నారు.

జలగాం, భివాండీలలో ప్రశాంతి

బొంబాయి, మే 12— జలగామ్, మహాడ్‌లలో మూడవరోజు నేడు కూడా ఎలాంటి సంఘటనలు జరిగినట్టు వార్తలందలేదు.

కర్ఫ్యూ అమలులో ఉన్న భివాండీలోగాని, పరిసరాలలోగాని పెద్ద సంఘటనలు ఏవీ జరగలేదని పోలీసు వర్గాలు తెలియజేశాయి.

థాణా పట్టణంలో ఒక హోటలు, కొన్ని కార్మికుల ఇళ్ళు గత అర్ధరాత్రి తగులబెట్టినట్టు యిక్కడికు వార్తలందాయి.

"శ్రీ వి. పి. నాయక్ రాజీనామా ఇవ్వాలి"

కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ తీర్మానం

న్యూఢిల్లీ, మే 12—భివాండీ, జలగామ్‌లలో పెద్దఎత్తున జరిగిన మత కలహాలను అరికట్టడానికి సకాలంలో చర్య తీసుకోవడంలో విఫలమైనందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ రాజీనామా ఇవ్వాలని, కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ కోరింది.

కౌన్సిల్ నిన్న ఆమోదించిన తీర్మానంలో మత కలహాలు జరగడానికి అవకాశంవుందని తరచుగా హెచ్చరికలు చేసినప్పటికీ ముఖ్యమంత్రి అలక్ష్యం చేయడం, శివసేన వారి మిత్రుల క్రిమినల్ చర్యలను అరికట్టడానికి చర్యలు తీసుకోవకపోవడం ఆశ్చర్యం కలిగించిందని తెలియజేశారు.

ఈ పరిణామాలకు మహారాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేకించి ముఖ్యమంత్రి పూర్తి బాధ్యత వహించవలసివుందని తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ అల్లర్లకు శివసేన, జనసంఘ్‌లు దీర్ఘకాలంగా ఎత్తకం వేశాయని, అల్లర్లు లేవగొట్టడానికి శివాజీజయంతి ఉత్సవాలపై రాళ్ళు రువ్వే కార్యక్రమం తీసుకొన్నారని ఆ తీర్మానంలో ఆరోపించారు.

పార్లమెంటు సమావేశం ముగిసిన తరువాత పార్లమెంటు సభ్యులు, శ్రీ దూర్కాండ్ రాయ్, శ్రీ సర్దూపాండే, శ్రీ ఎన్. జి. సర్దేశాయ్ కల్లోలిత ప్రాంతాలను సందర్శిస్తారు.

బెలాదిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణసమస్య

కేంద్ర ప్రభుత్వానికి సంఘర్ష సమితి హెచ్చరిక

ఆగదర్‌పూర్ (మధ్యప్రదేశ్), మే 12—మధ్యప్రదేశ్‌లో కాకిరాయిగుడులు గల బైలాదిల్లా ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకపోతే ప్రత్యక్ష చర్యకు దిగవలసి వస్తుందని బైలాదిల్లా సంఘర్ష సమితి హెచ్చరించింది.

కేంద్ర గనుల శాఖ స్టేట్ మంత్రి శ్రీ జి. జగన్నాథరావుకు సమర్పించిన మెమొరాండంలో సమితి ఈ బెదిరింపు చేసింది. ఇక్కడ గత శనివారంనాడు బైలాదిల్లా గనులకు సంబంధించిన ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సందర్భంలో వారు ఈ మెమొరాండం సమర్పించారు.

బైలాదిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలన్న కోర్కెను కేంద్ర ప్రభుత్వం అలక్ష్యం చేయడంద్వారా, చెనుకబడిన గిరిజన ప్రాంతానికి అన్యాయం చేయడమేగాక, మధ్యప్రదేశ్ ప్రజలకు అన్యాయం చేయడమని ఆ మెమొరాండంలో తెలియజేశారు.

నెలరోజుల లోపల ఈ సమస్యను పరిశీలించకపోతే, ప్రత్యక్ష చర్యకు దిగక తప్పదని ఆ మెమొరాండంలో హెచ్చరించారు.

నెలకు రు. 10 ల వాయిదాపై

అల్ వరల్డ్ సాండ్రస్ ట్రాన్సిస్టర్ (జపాన్ మోడల్) రేడియోస్కోప్ 3 బాండ్స్, 8 ట్రాన్సిస్టర్లు సైజ్ లాంప్‌తో ఫిట్ చేయబడిన ట్రాన్సిస్టర్ ప్రతి పట్టణమునకు, నగరమునకు పంపబడును. ఇండియాదర రు.300/-. ఆర్డరు ఇండ్లీషులో పంపండి.

Allied Trading Agencies,
(AJ) P. B. No. 2123, Delhi-7.

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

స్టేషనరీ సామగ్రి సప్లయి కొరకు టెండరు నోటీసు

సర్కిల్‌చే కోరబడు స్టేషనరీ సామగ్రి సప్లయి చేయుటకుగాను గుర్తింపబడిన సప్లయిదారుల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. కావలసిన సామగ్రి పేపరుముల పట్టికతో సహా టెండరు ఫారము కాపీ కావలసిన టెండరుదార్లు రు. 5.15లకు (అయిదు రూపాయల పదిహేను పైసలు మాత్రం) డీపు అక్కౌంటెంట్, టి.ఎల్.సి. సర్కిల్, కడప వారిపేర స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా, కడపలో చెల్లింపు జరుగు విధంగా ఏదైనా షెడ్యూల్డు బ్యాంకులో క్రాస్ చేయబడిన డిమాండ్ డ్రాఫ్టు తీసుకొని ఎంపిన సప్లయి చేయబడును. ఈ ప్రకటన తేదీకి ముందుగా తీసుకొన్న డిమాండ్ డ్రాఫ్ట్ అంగీకరించబడదు.

3. టెండరు సెట్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, టి.ఎల్.సి. సర్కిల్ కడపవారి ఆఫీసులో 21-5-70 నుంచి 31-5-70వరకు అమ్మకమునకు లభించును. టెండరు దాఖలు చేయుటకు తుదిగడువు 12-6-1970 తేదీ మధ్యాహ్నం గం॥ 3.00ల వరకు టెండర్లు 12-6-70 తేదీ సాయంత్రం గం 4.00లకు అప్పటికి స్వయంగా హాజరగు టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

4. టెండరు సెట్లు ఖరీదు టపువంటి వివరములోనూ వాపసు చేయబడదు.

5. విధిత గడువు, టైము దాటిన తరువాత చేసే టెండర్లు తెరవకుండానే త్రిప్పి పంపబడును. ఏ పద్ధతైన పోస్టల్ ఆలస్యములకు ఈ డిపార్టుమెంటు ఎటి బాధ్యత వహించదు.

6. ఏ కారణము చూపకయే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీర్, టి. యల్. సి. సర్కిల్, కడప వారికి కలదు.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
టి. యల్. సి. సర్కిల్, కడప.

ఫోను: 221
గ్రామ్స్: "TRALICON"

వర్గీకృత ప్రకటన

కావలెను

కరెంటు, ట్రాన్సిస్టరు రేడియోలు బాగు చేయుటకు అనుభవమున్నవారు కావలయును. రాదలచినవారు ఈ క్రింది అడ్రసునకు వేరుగాగాని ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా గాని సంప్రదించగోరుదుము. ఇట్లు,

దేవిశెట్టి నాగేశ

"పట్టణాలలో ఖాళీ ప్రదేశాలు ఆటపాటల కోసం కేటాయించాలి"

శ్రీ తిమ్మారెడ్డి హితవు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మే 12 — తూర్పుగోదావరిజిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్వర్యాన, ప్రభుత్వ ఏ. ఆర్. కళాశాలఆవరణలో నిర్మింపబడుతున్న ఇండోర్ స్టేడియంకు శంకుస్థాపన అర్థిక శాఖ మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆంధ్రదేశంలో కాకినాడ, రాజమండ్రి శతిలర పట్టణాలు ఒకనాడు క్రీడారంగంలో ప్రఖ్యాతి వహించాయని, నేడు ఆ పరిస్థితి కనపడకుండేలేదని, విద్యార్థులకు ఆటపాటలలో మంచి శిక్షణ విచ్చినపుడే వారు ఉత్తమ పౌరులు కావడానికి అవకాశ ముందని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని కలెక్టర్లు, పట్టణాలు గ్రామాలలోని ఖాళీ ప్రదేశాలను పిల్లల ఆటపాటల కోసం రిజర్వు చేయాలని, ఈపనిని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు ప్రథమంగా ప్రారంభించాలని ఆయన చెప్పారు. అన్ని పట్టణాలలో స్విమ్మింగ్ పూల్స్ ఎర్పరచాలని, ఆంధ్రులు మల్ల్య పరిశ్రమలో మంచి నేర్పరులు గావాలని ఆయనకోరారు.

రాజకీయవేత్తలు తమ నాలుకలను ఎలుబడితే అటు తిప్పగలరని, యితరులను విమర్శించడం మినహా, తమమీద వచ్చే విమర్శను సహించరని కాని క్రీడాకారులు తమ ప్రత్యర్థులను సైతం సహిస్తారని ఆయన అన్నారు.

తుపాను మొత్తం జిల్లాను నాశనం చేసినప్పుడు శ్రీ మాల కొండయ్య నాయకత్వాన జిల్లా ప్రజలంతా ఐక్యంగా విలవిడి కృషి చేశారని ఆయన చెప్పారు.

శ్రీ మాల కొండయ్య రిక్షా వారికి దుప్పట్లు, దోవతులు పంచిపెట్టమని మంత్రులను కోరారు.

పి. ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చలపతిరావు ప్రసంగిస్తూ, శ్రీ మాల కొండయ్య నిర్వహిస్తోన్న వివిధమైన ప్రజోపయోగ కార్యాలను వివరించారు.

శ్రీ చలపతిరావు, అంతర్జాతీయ క్రీడల పోటీలలో పాల్గొన్న పుట్‌బాల్ ఆటగాళ్ళు. శ్రీ మామిడిపల్లి అప్పారావు, శ్రీ గొల్లపల్లి రాములను సభకు పరిచయం చేశారు.

స్టేడియంకు శంకుస్థాపన చేసిన ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి సమావేశంలో ప్రసంగిస్తూ, జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్‌కు తాను మూడు నుంచి ఆరు లక్షల రూపాయలకు గ్రాంటును పెంచామని, క్రీడారంగంలో శీలం చాలా ప్రధానమైందని అన్నారు.

శ్రీ మాల కొండయ్య వందన సమర్పణ గావించారు.

పాల్వంచలో కార్మికుల రిలే నిరాహారదీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, మే 12 — ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన పాల్వంచలోని 600 మంది కార్మికులు గత రాత్రి గోపాలకృష్ణ దేవాలయం నుంచి సివిల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వరకు ఒక ఊరేగింపు జరిపారు.

అనంతరం ముగురు కార్మికులు రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

వేతన సంఘం సిఫారసులను అమలు పరచడం, పిఫ్టు అలవెన్స్ డిస్టు అలవెన్స్, వేతన స్కేళ్ళను తిరిగి సవరించడం, బోనస్ మొదలుగా గల కోర్కెలను కార్మికులు కోడుతున్నారు.

క్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ పర్వా సత్యనారాయణ, పాల్వంచ కార్మిక యూనియన్ కార్యదర్శి శ్రీ పి. వై. గిరి సభలో ప్రసంగించారు.

కృష్ణలంకలో పాల విక్రయ కేంద్రం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 12 — కృష్ణలంకలో నెలకొల్పబడిన పాల విక్రయ కేంద్రాన్ని వార్డు కౌన్సిలర్ శ్రీ నూతలపాటి రంగారావు కన్న మాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

పాల కేంద్రాన్ని తాడంకి వారి తోటలో నెలకొల్పారు. డాక్టరు తాడంకి రామేశ్వరరావు కొబ్బరికాయ కొట్టారు.

రాష్ట్ర పాల పదార్థాల వినియోగదారుల సంఘం నూతన విక్రయశాలలో నెలకొల్పడానికి కృషి చేశారు.

రాష్ట్ర సంఘ సహాయక కార్యదర్శి శ్రీ కుమార్ వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి అభివృద్ధి పనులు తెలియ చేశారు.

లా శిల్పుల సభ

[illegible] పేట, మే 12 — ఆంధ్ర [illegible] శిల్పుల చతుర్థ మహాసభ [illegible] ప్రదర్శనం కడప జిల్లా బద్వేలు [illegible] కడప జిల్లాయువజన బ్రహ్మంగారి [illegible] 14, 15 తేదీలలో జరుగు [illegible] శ్రీ చిత్రకారుడు [illegible] ప్రారంభిస్తారు. సభకు మంత్రి శ్రీ [illegible] రాజు ప్రారంభిస్తారు. శిల్పులకు పన్నులు [illegible]. "ఎడ్మిక్రి" ఎస్. ఎస్. ఆదిశేషుడు [illegible] ఎదర్శనను ప్రారంభిస్తారు. పెద్దలు [illegible] ప్రముఖులు ప్రసంగిస్తారు. కళ [illegible] సదస్సు భాష్య, కుమారుడు వున్నారు. పి. గన్న [illegible] పరంలో పనిచేస్తున్నాడు.

"రాష్ట్ర శ్రేయస్సు రైతు శ్రేయస్సుపై ఆధారపడివుంది"

శ్రీ కాకాని ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, మే 12 — రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ఇటీవల కడపలో వ్యవసాయ, పశుపోషణ శాఖల అధికారుల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ, రాష్ట్ర శ్రేయస్సు రైతులు పండించే పంటలపై ప్రధానంగా ఆధారపడి వుంటుందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు రైతులఅవసరాలను గుర్తించి, వారినంటలు ప్రయోజనాలు నిరంతరం రక్షించుతుండాలని ఆయన అన్నారు.

గతంలోవలె అధికారులు, రైతులు తమవద్దకు వచ్చినపుడే వారికి అవసరమైన సహాయాన్ని చేస్తామనే మనస్తత్వాన్ని పెంపొందిస్తే, రైతుల వద్దకే అధికారులు వెళ్ళాలని ఆయన ఉద్బోధించారు.

అధికారులు గ్రామాలకు వెళ్ళి పంటలకు వచ్చే తెగుళ్ళను పరిశీలించి అందుకవసరమైన మందులను వాడి పంటలను రక్షించాలని, ఎరువులకు వచ్చే రోగాలను కూడా బాగు చేయాలని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో నేడు అమలులో వున్న కొత్త పంగదాలు ఏవో చాలా మంది రైతులకు తెలియవని, యింకనవసరమైన ప్రచారం అధికారులు ఏ మాత్రం చేయటంలేదని ఆయన విమర్శించారు. అందుచేత అధికారులు గ్రామాలకువెళ్ళి రైతులను కలుసుకొని, కొత్త పంగదాలు గురించి నచ్చజెప్పి, తద్వారా అధికోత్పత్తి కోసం కృషిచేయాలని ఆయన అధికారులకు హితవు చెప్పారు.

ఆ విధంగా చేయడానికి యిష్టంలేని అధికారులు తమ పదవులను వదిలిపెట్టి బయటికి వెళ్ళడం మంచిదని ఆయన అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు చైర్మన్ శ్రీ ఆర్. సూర్యనారాయణ రెడ్డి వందన సమర్పణ గావించారు.

పంచాయతీ అధికారులకు ప్రమోషనులు

గుంటూరు జిల్లా సంఘం విజ్ఞప్తి

పెదవడ్లపూడి, మే 12 — గుంటూరు జిల్లా గ్రామ పంచాయతీ ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మొన్న గుంటూరులో సంఘం ప్రెసిడెంటు శ్రీ ఎస్. జె. రామారావు అధ్యక్షతన జరిగినది.

గ్రామ పంచాయతీ సిబ్బందికి పే స్కేల్సు రివైజు చేసిన అర్థరాత్రి ఇంటిమటుకు అమలుపరచనందున, వెంటనే ప్రభుత్వోద్యోగులకు మొన్న ఇచ్చినమాదిరిగా 19-3-69వ తేదీ నుంచి రివైజ్డు పే స్కేల్సు ఇవ్వవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు.

పంచాయతీల ఒకటవ గ్రేడు ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్లకు మూడవ గ్రేడు, మునిసిపల్ సెక్రటరీలుగా ప్రమోషన్లు ఇవ్వవలసినదిగా ప్రభుత్వంవారిని వీడు కోరారు.

పంచాయతీ ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్లను రెండవ గ్రేడునుంచి ఒకటవ గ్రేడుకు ప్రమోషన్లు భాలీ పున్నా పూరించనందున వెంటనే ప్రమోషనిచ్చి ఖాళీలను పూరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

నూతన కార్యవర్గానికి ఈ కింది వారిని ఎన్నుకొన్నారు: శ్రీ వి. కోటేశ్వరరావు అధ్యక్షులు. శ్రీ ఎ. వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు. శ్రీ డి. వి. ఎన్. వి. విశ్వనాథ్ సెక్రటరీ. శ్రీ ఎ. రంగారావు సంయుక్త కార్యదర్శి. శ్రీ చింతమనేని తేజోమూర్తి కోశాధికారి.

మంగిలిగుర్తివద్ద ఏలేరుపై వంతెన

మంత్రిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పిఠాపురం, మే 12 — తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం పంచాయతి సమితికి చెందిన మంగిలిగుర్తి గ్రామంవద్ద ఏలేరు నది మీద వంతెన నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ తోట రామస్వామి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

శాసనసభ్యులు యార్ల సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన సభ జరిగినది.

శ్రీ కామరాజు మంత్రికి సన్మానపత్రాన్ని సమర్పించారు.

పిఠాపురం మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ డి. వి. కె. సూర్యారావు, పెద్దాపురం పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ పంతం రాజారావు, శ్రీ డి. మాధవరావు, శ్రీ పంతం ప్రసాదరావు మొదలయిన వారు మాటాడారు.

మంగిలిగుర్తి పంచాయతీ సర్పంచ్ శ్రీ వేకేటి సోమరాజు వందన సమర్పణం చేశారు.

ముంగండ వద్ద విద్యుద్ఘాతానికి కార్మికుని దుర్మరణం

అంబాజీపేట, మే 12 — తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట తాలూకా ముంగండ వద్ద ఆదివారం మధ్యాహ్నం నెంబరు 55/15 స్థంభంవద్ద యాంత్రిక లోపాలను చూస్తున్న విద్యుచ్ఛక్తి శాఖ హెల్పరు శ్రీ కుడివాడ సూర్యనారాయణ (20) విద్యుద్ఘాతానికి గురయి వెంటనే మరణించాడు.

ఈ కార్మికుడిస్వగ్రామం కె. పెదపూడి. భార్య, కుమారుడు వున్నారు. పి. గన్నవరంలో పనిచేస్తున్నాడు.

పెదనందిపాడు గ్రామంలో విద్యుదీకరణ కార్యక్రమానికి వాణిజ్య శాఖామంత్రి శ్రీ పి. అంకినీడు ప్రసాదరావు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడును కూడా ఫొటోలో చూడవచ్చు

పల్లెలు-బస్తీలు

నందిగామ : కృష్ణా జిల్లా నందిగామ సమితి ప్రతిపక్ష కాంగ్రెసు సమావేశం శ్రీ ఆళ్ళనరసింహయ్య అధ్యక్షతన ఇటీవల జరిగినది. జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు సమావేశంలో పాల్గొని. రానున్న పంచాయతి ఎన్నికలలో, శాసనమండలి ఎన్నికలలో తమ అభ్యర్థులను ఎక్కువగా గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త పనిచేయవలసిన అవసరాన్ని వివరించారు. శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు, శ్రీ పోలా విశ్వనాథం మొదలైన వారు క్రమశిక్షణతో ప్రతి కార్యకర్త పని చేయవలసిన అవసరాన్ని వివరించారు.

సత్తెనపల్లి : గుంటూరుజిల్లా సత్తెనపల్లి బెల్టిపోస్ ఉద్యోగులు ఇటీవల కొత్తగా బ్రాంచి యూనియన్‌ను ఏర్పరచారు. ప్రారంభోత్సవం సభకు స్థానిక కళాశాల ఉపన్యాసకులు శ్రీ వి. మాస్కాంతేశ్వరరావు అధ్యక్షత వహించారు. డివిజనల్ సెక్రటరీ శ్రీ జె. సోమశేఖరరావు ఉపన్యసించారు. ఈకిందివారిని ఆఫీసు ప్రతినిధులుగా ఎన్నుకొన్నారు: ప్రెసిడెంటు శ్రీ వి. టి. సింగు. సెక్రటరీ: శ్రీ ఎం. వి. రాఘవయ్య. ట్రెజరరు: శ్రీ కె. జోసఫ్.

కొత్తపేట : సత్యవేడు సమితి ప్రాథమిక పాఠశాల తృతీయ వార్షికోత్సవం ఇటీవల సమితి ప్రెసిడెంటు శ్రీ వెలుగోపాల రెడ్డి అధ్యక్షతన జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. చంగల్వరాయం వార్షిక నివేదికను సమర్పించారు.

కొయ్యలగూడెం : లక్కవరంలో 75 ఎరుకుల కుటుంబాలకు ఇండ్లస్థలాల పట్టాలను లోగడ ఇచ్చారు. వారికి ఒక్కొక్కరికి వందరూపాయలను కొప్పూరు తహశీల్‌దారు మొన్న పంచారు. వి. డి. ఓ. శ్రీ ఎ. వెంకటేశ్వరరావు డబ్బును సద్వినియోగం చేసుకొని ఇండ్లు నిర్మించుకొనవలెనని కోరారు.

నెలూరు : కోవూరుతాలూకా అల్లూరులో హ్యూమనిస్టు ఉద్యమం ఆధ్వర్యాన శ్రీ ఎ. కృష్ణారెడ్డి అధ్యక్షతన సభ జరిగినది. శ్రీకత్తుల రమణయ్య ఉపన్యసించారు.

ఉలవపాడు : ఒంగోలుజిల్లా ఉలవపాడు పంచాయతీ సమితికి చెందిన నాయుడుపాలెంలో ఇటీవల హరిజన దినోత్సవము జరిగినది ఆరోగ్యం. గృహ పారిశుధ్యాలలో పోటీలను నిర్వహించారు. పోటీలో గెలుపొందినవారికి నాయుడుపాలెం పంచాయతీ హరిజన సభ్యులు శ్రీ చెరుకూరి మస్తానయ్యరు. 50 ల విలువగల బహుమతులను వంచిపెట్టారు. శ్రీ శిశు సంక్షేమ విస్తరణాధికారి శ్రీమతి కృపాదానం గ్రామ సేవికలు మార్తమ్మ సీతారామమ్మ, సత్యవతి అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు శ్రీ బి. ఆర్. నాయుడు ప్రోగ్రెస్ అసిస్టెంటు శ్రీ ఎ. శేషగిరిరావు కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు.

త్యాళ్ళూరు : మొన్న గుంటూరు జిల్లా త్యాళ్ళూరు పంచాయతీ సమితికి చెందిన అత్తలూరులో ఎరుకలవారికి చెందిన 69 కుటుంబాలవారికి ఇండ్లస్థలాలపట్టాలు, ఒక్కొక్క కుటుంబానికి పంద రూపాయల నగదును జిల్లా అడిషనల్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు శ్రీ కె. సాల్మన్, త్యాళ్ళూరుసమితి అధ్యక్షులు శ్రీ నూతలపాటి హనుమంతరావు బహూకరించారు.

సామర్లకోట : స్థానిక డి. ఎస్. అండ్ ఎ. కంపెనీ సిబ్బంది యూనియన్ 11 వ సర్వసభ్య సమావేశం మొన్న బసివిరెడ్డి సత్రంలో జరిగినది. ఈ కింది నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు: శ్రీ చినపువ్వుల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు శ్రీ ఘనరాజు అన్నంరాజు. కార్యదర్శి శ్రీ జొన్నలగడ్డ మంగపతిరావు. సహాయకార్యదర్శి శ్రీ జక్కువరపు వెంకటేశ్వరరావు. కోశాధికారి శ్రీ ప్రత్తి వీరవెంకటసత్యనారాయణరావు.

శ్రీశైలంలో అతిరుద్ర మహాయజ్ఞం పరిసమాప్తం

కర్నూలు, మే 12 — శ్రీశైలంలో గత నెల 21 వ తేదీన ప్రారంభింపబడిన అతిరుద్ర మహాయజ్ఞం, ఈ నెల 4 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రాఘవమ్మ సమక్షంలో ముగించబడింది.

జగద్గురు శివగంగ పీఠాధిపతి ఈ యజ్ఞానికి హాజరయ్యారు. 5 వేల మంది ప్రజలు యజ్ఞాన్ని చూశారు. 450 మందిరుత్విక్కులు యజ్ఞంలో పాల్గొన్నారు.

యజ్ఞం జరుగుతున్న సమయంలో ఆంధ్ర ప్రభుత్వ మంత్రులు శ్రీ రామలింగరాజు, శ్రీ పాగి సూర్యనారాయణరాజు, శ్రీ అక్కిరాజు వాసుదేవరావు, శ్రీ తిమ్మారెడ్డి, శ్రీలక్ష్మీ నరసయ్య, శ్రీ అప్పల నాయుడు, శ్రీ వెంగళరావు శ్రీశైలం సందర్శించారు.

యజ్ఞంద్వారా భగవంతుని ఆశీర్వాదాలను పొందవచ్చునని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీ రామలింగరాజు అధ్యక్షతన ఏర్పాటుచేయబడిన సందిత సన్మానంలో యజ్ఞంలో పాల్గొన్న రుత్విక్కులకు యథోచితంగా సన్మానం జరుపబడింది.

సిరిసిల్ల బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, మే 12 మొన్న కరీంనగరంజిల్లా సిరిసిల్లలోని జిల్లాపరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల దినోత్సవం జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ డి. హనుమంతరావు అధ్యక్షతన జరిగినది.

బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎస్. కనకవల్లి అహూతులకు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం పాఠశాల విద్యుచ్ఛక్తిసరఫరాకు ప్రారంభోత్సవం చేశారు.

పాఠశాల విద్యాకమిటీ పక్షాన అధ్యక్షులు శ్రీ రుద్ర శంకరయ్య చూట్లాడుతూ, తాము రెండువేల రూపాయలను లేదారేడి నిమిత్తమై చెల్లించగలమని అన్నారు.

సాసనసభ్యుడు శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు కూడా సభలో ఉపన్యసించారు.

సాంస్కృతిక కార్యక్రమం జరిగింది.

శ్రీ కొండా శంకరయ్య కృతజ్ఞతలను తెలిపారు.

"రాష్ట్ర ఖాదీబోర్డు ప్రతి గ్రామంలో ఉత్పత్తి శాఖలు నెలకొల్పాలి"

మంత్రి వెంకన్న ఉద్ఘాటన

తిరుపతి, మే 12 — రాష్ట్ర ప్రభుత్వ లఘుపరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జి. సి. వెంకన్న నిన్న తిరుపతిలోని ఆంధ్ర గ్రామ స్వరాజ్య సంఘం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ, ఉద్యోగాల్లేని వారికి ఉపాధికల్పన కోసం ప్రతి గ్రామంలోను రాష్ట్ర ఖాదీ బోర్డు ఉత్పత్తి శాఖలను ఏర్పరచాలని అన్నారు.

రాష్ట్రంలో కావలసినంత దూది వుండగా, గ్రామాలలో వేలాది చేనేత పనివారుండగా, ఖాదీ బోర్డు అధికారులు రాష్ట్రం అవతలి ప్రాంతాల నుంచి 50 శాంత దూదిని ఎందుకు కొంటున్నారని శ్రీ వెంకన్న సూటిగా ప్రశ్నించారు.

రాష్ట్రంలోని గ్రామాలలో, ప్రత్యేకంగా కరువుకు గురియైన గ్రామాలలో నూలు వడికే శాఖలను ఖాదీబోర్డు నెలకొల్పి, వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించవచ్చునని ఆయన అన్నారు.

ఖాదీ ఉత్పత్తి దేశభక్తితో కూడి వున్న కార్యక్రమంగా పరిగణించి పేద ప్రజల ఉద్ధరణకోసం ఖాదీ బోర్డువారు ఎక్కువ శాఖలను స్థాపించాలని ఆయన కోరారు.

ఖమ్మంజిల్లాలో వర్గ ప్రాబల్యానికైనపురు మంత్రుల ప్రయత్నాలు

ప్రతిపక్ష కాంగ్రెసు ఉపనాయకుని ఆరోపణ

(ఆంధ్రజ్యోతి విలేకరి)

కొత్తగూడెం, మే 12 — రాష్ట్ర శాసన సభలోని ప్రతిపక్ష కాంగ్రెసు ఉపనాయకులు శ్రీ గోగినేని సత్యనారాయణరావు, శాసన మండలిలోని ఉపనాయకులు శ్రీమతి వాణీ రమణారావు, ఖమ్మంజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. కె. చౌదరి మొన్న ఇక్కడకు వచ్చి యువజన కాంగ్రెసు కార్యకర్తలతో జిల్లాలోని రాజకీయపరిస్థితి గురించి చర్చించారు.

ఆ సందర్భంగా శ్రీ సత్యనారాయణరావు ప్రసంగిస్తూ, "జిల్లాలోని ఇద్దరు మంత్రులు జిల్లాలో తమ వర్గాల ప్రాబల్యంకోసం వేస్తున్న ఎత్తుగడలు, సాగిస్తున్న ప్రచారం విద్యావంతులకేకాక, సామాన్యులకు కూడా దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి" అని అన్నాడు.

"రానున్న పంచాయతీ ఎన్నికలలో తమ వర్గాల ప్రాబల్యం కోసం గ్రామాలలో పనిచేయడానికి వీరు 20 జీపులను వినియోగిస్తున్నారు. గ్రామాలలో ఇరువర్గాల మధ్య పరస్పర ద్వేషాలను రెచ్చగొడుతున్నారు. అది కారానికి, ధరానికి ప్రజాస్వామ్యంలో ఎల్లప్పుడు ప్రాముఖ్యత వుంటుందని వీరి చర్యలు రుజువు పరుస్తున్నా"యని ఆయన ఆరోపించారు.

రానున్న పంచాయతీ ఎన్నికలు సక్రమంగా జరుగుతాయా అనే సందేహం, ఆందోళన కలుగుతున్నాయని, ఆందోళన కరం. బాధాకరం అయిన ఈ పరిణామాలు తీవ్ర రూపం దాల్చకముందే ప్రజలు అప్రమత్తతతో తమ విజ్ఞతను ప్రదర్శించవలెనని ప్రజలను విద్యావంతులను చేయడం యువజన కాంగ్రెసు కార్యకర్తల ధ్యేయమైపుంటవలెనని. పంచాయతీ ఎన్నికలలో గెలుపు కన్నా ప్రజలను వివేకవంతులుగా చేయడం అత్యంతావశ్యకమైన బాధ్యతగా యువజన కార్యకర్తలు గుర్తించవలెనని శ్రీ సత్యనారాయణరావు అభిలాషించాడు.

అయిన తాలూకాలోని తొమ్మిది పంచాయతీ సమితులలో 250 మంది సర్పంచులను, తొమ్మండుగురు సమితి ప్రెసిడెంట్‌లను గిరిజనుల నుంచి మాత్రమే ఎన్నిక చేయవలెనని శాసనం చేయుండడం అన్యాయమని ఆయన తెలిపారు.

సరికొత్త నాయకత్వాన్ని సృష్టించుకోవడానికి వీలుగా తమకు తామే కార్యకర్తలను సృష్టించుకొనే అవకాశం ప్రజలకు కల్పించవలెనని శ్రీ గోగినేని సత్యనారాయణరావు విజ్ఞప్తిచేశారు.

శ్రీ జలగం వెంగళరావు పర్యటన

హైదరాబాద్, మే 12 — ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈనెల 13 వ తేదీ ఉదయం హైదరాబాద్‌లో బయలుదేరి ఖమ్మం వెడతారు ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొంటారు.

13 వ తేదీన ఖమ్మం నుంచి హైదరాబాద్ వెడతారు.

చైతన్య భారతి

విజయవాడ, మే 12 — ఇక్కడి విశాలాంధ్ర ప్రచురణాలయం పేడమీద స్థానిక చైతన్య భారతి ఆధ్వర్యాన 13 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు జరిగే సభలో తెలుగు సాంస్కృతిక ప్రాశస్త్యం జరుగుతుంది.

శ్రీ పురాణం సూర్యప్రకాశరావు, శ్రీ వి. వి. కృష్ణారావు ప్రసంగిస్తారు.

రాజమండ్రిలో వేద పాఠశాల

పండితునిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, మే 12 — స్థానిక కోటిలింగ క్షేత్రంలో వందిరి మహాదేవుడు సత్రం ఆవరణంలో వందిరి మహాదేవుడు వేద పాఠశాలకు "వేదార్థ వాచస్పతి" శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి మొన్న ప్రారంభోత్సవం చేస్తూ వేద పండితుల ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేయవలెనని కోరారు.

తొలుత శ్రీ వాజపేయాజుల సుబ్రహ్మణ్యశాస్త్రి స్వాగతం పలికారు.

ఎండోమెంట్సు డిప్యూటీ కమిషనరు శ్రీ జి. వి. చలపతిరావు వందిరి మహాదేవుడుగారు 1891లో 30 వేల రూపాయల ఆస్తి ఇచ్చినారోయారని, నేడు సంవత్సరానికి 60 వేలు ఆదాయం వచ్చే ఆస్తి అయిన దని, వారు తమ పిలుపో దానిని వేద విద్య ప్రచారానికి, వేదవిద్యార్థులకు వినియోగించవలెనని ప్రార్థిస్తారని చెప్పారు.

శ్రీ ఉమా కోటిలింగేశ్వరస్వామి ఆలయ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ కంటిపూడి సుబ్బారావు ధన్యవాదాలను సత్కరించారు.

శ్రీ మిత్తింటి నరసింహమూర్తి వందన సమర్పణం చేశారు.

గ్రంథావిష్కరణ

రాజమండ్రి, మే 12 — శ్రీ కోమారి వెంకటరత్నం అనువదించిన సౌదామినిలో గొండాకె శ్రీ భువనేశ్వరి పీఠ పరిచయ పుస్తకాన్ని మొన్న ఇక్కడి విక్రమహాల్‌లో జరిగిన సభలో స్వామి కారుణ్యానంద ఆవిష్కరించారు.

శ్రీ అవసరాల రామారావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ బుగ్గా పాపయ్య శాస్త్రి తొలుత స్వాగతం పలికారు.

సభలో పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

రేట్ పేయర్ల సంఘం

రాజమండ్రి, మే 12 — రేట్ పేయర్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మొన్న ఛాంబర్ ఆఫ్ కామర్సు కార్యాలయములో శ్రీ ముట్నూరి వెంకట సోమసుందరం అధ్యక్షతన జరిగినది. శ్రీ ఉప్పులూటి గంగాధరం స్వాగతం పలికారు. శ్రీ శ్రీకాకుళపు సత్యానందం జమా ఖర్చులను ప్రవేశపెట్టారు.

ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: శ్రీ మహమ్మద్ గాలిబ్ అధ్యక్షులు. శ్రీయుతులు ముట్నూరి వెంకట సోమసుందరం, డాక్టర్ మండపల్లి మల్లికార్జునరావు, ఉప్పులూటి గంగాధరం ఉపాధ్యక్షులు. శ్రీకాకుళపు సత్యానందం కార్యదర్శి. శ్రీ వరదా సత్యనారాయణ, శ్రీ నూలు వెంకట సీతారామ చంద్రమూర్తి సహాయ కార్యదర్శులు. శ్రీ కాదుమూరి సర్వేశలింగం కోశాధికారి.

ఖాజీకి సన్మానం

రాజమండ్రి, మే 12 — మహమ్మద్ గాలిబ్ సాహెబ్ రాజమండ్రి ఖాజీగా నియమితులైన సందర్భంగా మొన్న రేట్ పేయర్సు అసోసియేషన్‌వారు ఛాంబర్ ఆఫ్ కామర్సు కార్యాలయంలో ఆయనకు సన్మానం చేశారు. సభ శ్రీ ముట్నూరి సోమసుందరం అధ్యక్షతన జరిగినది.

శ్రీయుతులు కాదుమూరి మార్కండేయులు, శ్రీ కాకుళపు సత్యానందం, సీతారామయ్య, రహమతుల్లా, నదీపుల్లాషా ప్రభృతులు శ్రీ గాలిబ్ కార్యదక్షతను ప్రశంసించారు.

శ్రీ గాలిబ్ సముచితోత్తర సమాధానం చెప్పారు.

కలెక్టరుకు సన్మానం

రాజమండ్రి, మే 12 — ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా ఇటీవల ఇక్కడి రెడ్‌క్రాస్ శాఖవారు, రోటరీ క్లబ్బువారు అఖిలభారత రెడ్‌క్రాస్ అవార్డు విజేత, జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షులు, జిల్లా కలెక్టరు శ్రీ లింగం మాల కొండయ్యకు సన్మానం చేశారు.

రెడ్‌క్రాస్ కార్యదర్శి శ్రీ పోతాప్రగడ సూర్యనారాయణ స్వాగతం పలికారు.

సభకు డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ జిల్లాలో తుపాను సంభవించినపుడు శ్రీ మాల కొండయ్య చేసిన సేవలు మరపురానివని అన్నారు.

కాకినాడ సి. ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ బి. వి. చలపతిరావు ప్రసంగిస్తూ, తాము కరీంనగరంలో కాలేజీ ప్రిన్సిపాల్‌గా వున్నప్పుడు అక్కడ అప్పుడు జిల్లా కలెక్టరుగా వున్న శ్రీ మాలకొండయ్య చేసిన సేవలు ముగ్ధుణ్ణి చేశాయని. ఆయన బాధిత ప్రజలకు ఎలా ఏదంగా సహాయం చేయవలెననే స్వభావం కలవారని ప్రశంసించారు.

శ్రీయుతులు సి. పి. ఆర్. మోహనరావు, బి. సి. టోరా, కె. సింహాచలరాజు, శ్రీమతి వుండవిల్లి లక్ష్మీసుబ్బారావు కూడా సభలో శ్రీ మాలకొండయ్య సేవలను వస్తుతించారు.

శ్రీమతి లక్ష్మీమాలకొండయ్య తమ ప్రదర్శనం పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ జలగం వెంగళరావు పర్యటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, మే 12 — ఖమ్మంజిల్లా బూర్గంపాడు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం, స్టాండింగ్ కమిటీల సమావేశం ప్రెసిడెంట్ శ్రీ తొటకూర వెంకటప్పయ్య అధ్యక్షతన మొన్న జరిగినది.

సభ్యులు శ్రీ కృష్ణంరాజు మృతి వల్ల ఏర్పడిన ఖాళీకి బూర్గంపాడుకు చెందిన శ్రీ దుద్దుకూరి సూర్యనారాయణను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విస్తరణాధికారి శ్రీ ఎ. ఎస్. వి. శర్మ వార్షిక నివేదికను, 1970—71 సంవత్సర

నర్సింగ్ వృత్తిలో తెలంగాణా అభ్యర్థులు

తగు సంఖ్యలో లేరని మంత్రి శ్రీ అన్సారీ విచారం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, మే 12 — నర్సింగ్ వృత్తిలో తెలంగాణా అభ్యర్థులు అతి తక్కువ సంఖ్యలో చేరుతున్నారని రాష్ట్ర మంత్రి శ్రీ ఇబ్రహీమ్ ఆలీ అన్సారీ నిన్న విచారం వ్యక్తం చేశారు.

శిక్షణపొందిన భారత నర్సుల సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యాన ఏర్పాటైన "నర్సుల వారోత్సవాన్ని" ప్రారంభిస్తూ, శ్రీ అన్సారీ నర్సుల వృత్తి ఉన్నతమైనదని, జీవనోపాధి కల్పించడమేకాక, సమాజానికి సేవచేసేందుకు అవకాశాలను కూడా కల్పిస్తుందని పేర్కొన్నారు.

తెలంగాణా ప్రాంతం అభ్యర్థులు ఈ వృత్తిలో చేరాలని, ఈ విషయంపై నర్సుల సంఘం శ్రద్ధ వహించవలదని ఆశిస్తున్నామని మంత్రి చెప్పారు.

వైద్య సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ రమేశ్ పాయ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ వివాహిత స్త్రీలతో పాటుపైమ్ నర్సులనే ప్రత్యేక వర్గాన్ని నెలకొల్పాలని సూచించారు. ఇంగ్లీషులో రగినంత పరిజ్ఞానం లేనందువల్ల నర్సుల ప్రమాణాలు దిగజారాయన్నారాయన.

పోషించలేక పిల్లల హత్య: తండ్రి ఆత్మహత్య

చెంగల్పట్టు జిల్లాలో దారుణ సంఘటన

మద్రాసు, మే 12 — చెంగల్పట్టు జిల్లా వెలికాడు గ్రామానికిచెందిన కుప్పుస్వామిరెడ్డి అనే రైతు గత ఆదివారం నాడు తన ముగ్గురు పిల్లలకు విషమిచ్చి, తానుకూడా విషంత్రాగి ఆత్మహత్య చేసుకున్నట్టు ఇక్కడికువార్తలు అందినవి.

ఆ ముగ్గురు పిల్లలలో ఇద్దరు చనిపోయారు.

అతని వయస్సు 35 సంవత్సరాలు. పిల్లలను పోషించలేక ఆయన ఈ దారుణానికి పాల్పడినట్టు తెలుస్తున్నది.

ఈ దుస్సంఘటన జరిగిన రోజున కుప్పుస్వామిరెడ్డి తన ముగ్గురు పిల్లలను వారి అమ్మమ్మ ఇంటికి తీసుకొని వెళుతున్నటు చెప్పి, మార్గమధ్యంలో నల్లు కప్పుల టీ తీసుకొని, అందులో వంటల తెగుళ్ళ నివారణ మందుకలిపి పిల్లలకు ఇచ్చి తాను కూడా త్రాగాడు.

ఏడు సంవత్సరాలుగల మూడవ కుమార్తెను చెంగల్పట్టు మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చేర్చారు.

ఈ విషం త్రాగిన వెంటనే 13, 10 సంవత్సరాలుగల ఇద్దరు కుమార్తెలు మరణించారు.

ప్రధానికి తెలంగాణా ఎన్. జి. ఓ.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12 — తెలంగాణా ఎన్. జి. ఓ.ల రాయబారవర్గం నిన్న ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని తమ ఇబ్బందుల గురించి విచారణ జరపడానికి చట్ట సమ్మతమైన కమిషన్‌ను ఏర్పాటుచేయాలని కోరారు.

తెలంగాణా ఉద్యోగులు ఎదుర్కొంటున్న చిక్కుల గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు శ్రీమతి గాంధి తెలియజేశారు.

కమిషన్ ఏర్పాటు చేయడం గురించి ప్రస్తావిస్తూ, ఇతర ప్రాంతాలలో దానివల్ల కలుగగల పరిణామాల గురించి ప్రభుత్వం పరిశీలించవలసి వుంటుందని ఆమె చెప్పారు. అయితే ఉద్యోగులు తమ ఇబ్బందులను తొలగించుకొనడానికి ఇతర మార్గాలు కనపడని కారణం చేతనే దాన్ని కోరుతున్నట్టు శ్రీమతి గాంధి తెలియజేశారు.

వెంటచింతలలో ఆంధ్రప్రదేశ్ ట్రాన్సిస్టర్ రీడియోల్ మేనేజరు శ్రీ సి. రాధాకృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

లోకల్ టెలిఫోన్ కాల్స్ రుసుము సవరణ

హైదరాబాద్, మే 12 — లోకల్ టెలిఫోన్ కాల్ ఛార్జీలను ఈ నెల 15 నుంచి సవరిస్తారని హైదరాబాద్ టెలిఫోన్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జారీచేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

క్వార్టర్ (మూడు నెలలు)లో మొదటి 150 లోకల్ కాల్స్‌కు ఎట్టి రుసుం వుండదు. తదుపరి ఆరు వందల కాల్స్‌కు కాల్ ఒక్కింటికి 15 పైసలు చొప్పున, 750 కాల్స్‌వైన, ప్రతి కాల్‌కు ఇరవై పైసల చొప్పున ఆ క్వార్టర్‌లో వసూలు చేస్తారు.

బెంగాల్‌లో నక్సలైట్స్ కార్యకలాపాలు

అణచివేతకు తీవ్ర చర్యలు

కలకత్తా, మే 12 — పశ్చిమ బెంగాల్‌లో నక్సలైట్ల చర్యలను అణచడానికి పోలీసులు పెద్దఎత్తున అరెస్టులు, దాడులు ప్రారంభించారు.

ఈ విషయం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. ముల్లిక్ వెల్లడించారు.

ప్రొఫెసర్ అదృశ్యం

దుర్గాపూర్, మే 12 — ఇక్కడి ఇంజనీరింగ్ కాలేజి ప్రొఫెసర్ శ్రీ సి. ఎ. రామస్వామి శనివారం నాడుంత్రం నుంచి కనబడడంలేదు.

ఆ రోజు బజారుకి మార్కెట్‌నుంచి తిరిగి వచ్చిన తరువాత ఆయన తమ కుటుంబ సభ్యులకు ఇంటివరకు కనబడలేదట.

పోలీసులు అన్వేషిస్తున్నారు. కాని అతని జాడ తెలియలేదు.

ఈశాన్య కౌన్సిల్ బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 12 — భద్రత అభివృద్ధి సమస్యలు పరిష్కారానికి భారతదేశం ఈశాన్య ప్రాంతంలో కౌన్సిల్ ఏర్పరచడానికి వీలు కల్పించే సమిత్తం ఈశాన్య కౌన్సిల్ బిల్లు ను లోకసభ నిన్న ఆమోదించింది.

ఈ బిల్లుకు లోకసభలోని అన్ని వర్గాల మద్దతు లభించింది. అయితే, ఈశాన్య ప్రాంతం సమస్యల పరిష్కారానికి ఈ బిల్లు పూర్తిగా తోడ్పడలేకపోవచ్చునని కొందరు సంశయం వెలిబుచ్చారు.

బిల్లుకు సంక్షిప్తంగా సమాధానమిస్తూ, ఓటును ప్రవేశపెట్టిన హోం మంత్రి శ్రీ చవాన్ సభ్యుల సందేహాలకు జవాబు యిచ్చారు.

వైస్రాయ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎం. మంజునాథ్ దేశంలోని హరిజనుల సమస్యలకు మతాంతరీకరణ పరిష్కారం రాజాలదని స్పష్టం చేసినట్టు, పూర్తి వార్త.

విజయవాడలో రిపబ్లిక్ మహోత్సవ ముఖ్యగమనిక!
మంచుపర్దియం ప్రకారం
విజయవాడ, వినోదాలో
కోటీశ్వరుడు
ఈనెల 14 వరకు మాత్రమే!
15-5-70 శుక్రవారం నుండి
న్యూట్రిస్టో
విజయవాడ...
రాజకుమారిలో
ప్రదర్శించబడుతుంది!
ఆంధ్రదేశంలోని
అన్ని ముఖ్యకేంద్రాల్లో
రికార్డుకలెక్షన్లతో
నడుస్తోంది! ప్రార్థన

క్రీడాభిరామం

హైదరాబాద్ బ్లూస్ జటుచేత 270 పరుగులు

నవాబ్ పటౌడీ స్మారక క్రికెట్ టోర్నమెంటు ఫైనల్స్‌లో

భోపాల్, మే 12 — ఇక్కడ జరుగుతున్న నవాబ్ పటౌడీ స్మారక క్రికెట్ టోర్నమెంటు ఫైనల్స్‌లో నిన్న ఆటముగిసే సమయానికి హైదరాబాద్ బ్లూస్ జట్టు అయిదు వికెట్ల నష్టానికి 270 పరుగులు చేసింది.

టైగర్ XI జట్టుతో నిన్న ప్రారంభమైన ఈ పోటీ మూడురోజులపాటు జరుగుతుంది.

14 బౌండరీలు, రెండు శక్తివంతమైన సిక్సర్లతో సుల్తాన్ సరీం 116 పరుగులు చేసి హైదరాబాద్ బ్లూస్ జట్టును ఇలోధికంగా తోడ్పడ్డాడు.

ఈ జట్టులో అబిద్ అలీ, ఎం. ఎల్ జయసింహ, సలీమ్ దురాని, అజిత్‌పాల్ వికెట్ కీపర్ ఇందర్‌జీత్ సింగ్, మన్‌కడ్, పటౌడీ ప్రభృతులు వున్నారు.

నిన్నటి ఉష్ణోగ్రత ఇక్కడ 112 డిగ్రీలు వున్నప్పటికి ప్రేక్షకులు ఆసక్తితో ఈ పోటీని తిలకించారు.

మొన్న జరిగిన సెమీఫైనల్‌లో టైగర్ XI జట్టు విదర్భను ఓడించింది.

మొనాకో కార్ల పోటీలో జాఖెన్ రిండ్‌కు ప్రథమ స్థానం

మాంటికార్లో, మే 12 — 28 వ మొనాకో కార్ల పందెంలో ఆస్ట్రేలియాకు చెందిన జోఖెన్ రిండ్ తన లోటస్ 49 సి కారులో గెలుపు సాధించాడు.

చివరి దశలో తనకంటె ముందున్న జాక్ బ్రభామ్ (అస్ట్రేలియా)ను అధిగమించి రిండ్ ప్రథమంలోగా వచ్చాడు.

సలుపుగ తిరగడంలో బ్రభామ్‌కారు దొర్లి నష్టపోకపోతే వెంటాకవాసిలో అదుపు ప్రమాదం తప్పించుకొన్నాడు. వెంటనే కారును వరలించి బ్రభామ్ ద్వితీయ స్థానాన్ని పొందాడు.

ఫ్రాన్స్‌కు చెందిన హెన్రీ పెస్కారోలో తృతీయ స్థానం లభించింది.

పందానికి నిర్దేశించిన దూరం 150 మైళ్ళ పర్యంతో పెక్కు మలుపులు, మిర్చువల్లాలు, ఇండ్లు వున్నాయి.

యూరోపియన్ జోన్ డేవిస్‌కప్ టెన్నిస్

రష్యా, బల్గేరియా, ఆరబ్ రిపబ్లిక్, ఫ్రాన్స్‌ల రెండవ రౌండులో ప్రవేశం

బుడాపెస్ట్, మే 12 — ఇక్కడ జరుగుతున్న యూరోపియన్ జోన్ డేవిస్‌కప్ పోటీలో సోవియెట్ యూనియన్, బల్గేరియా, ఆరబ్ రిపబ్లిక్, గ్రీస్, ఫ్రాన్స్, స్పెయిన్‌లు మొన్న రెండవ రౌండ్‌లోకి ప్రవేశించాయి.

మొదటి రౌండ్ పోటీలో స్పెయిన్ క్రీడాకారులు బహు ఆసక్తికరమైన ఆటను ప్రదర్శించారు. ఈ జట్టు స్విట్జర్లాండ్‌పై 5-0 ఆధిక్యం పొందింది.

ఫ్రాన్స్, స్విట్జర్లాండ్‌పై 4-1 విజయం పొందింది. రెండవ రౌండ్‌లో ఆస్ట్రియాతో పోటీపడడానికి అర్హత పొందింది. కాగా గ్రీస్ ఆదు హాలెండ్‌ను బ్యూరు 4-1 లో ఓడించి, రెండవ రౌండ్‌లో డుడేనియాతో పోటీ పడనున్నది.

బల్గేరియా స్విట్జర్లాండ్, నార్వే జట్టుపై 3-1 ఆధిక్యం పొందింది. రెండవ రౌండ్‌లో పశ్చిమ జర్మనీతో ఆడనున్నది.

అలెగ్జాండర్ మెట్రెవ్లి, హంగరీకి చెందిన స్టాల్మాస్టర్స్‌ను బ్యూరు 6-4, 6-2, 6-2 లో ఓడించడంతో రెండవ రౌండ్ పోటీకి సోవియెట్ రష్యా అర్హత పొందింది.

మద్రాసు రేవు నిర్వహణ సంస్థ ఒక ఇండియన్ కంపెనీ నుంచి రెండు పెద్ద టగ్‌లను కొనుగోలు చేయడానికి తొలి సారిగా ఆర్డర్ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

హైదరాబాద్ హాకీ లీగ్ టోర్నమెంట్

సెంట్రల్ పోలీసు లైన్‌జట్టుపై ఆర్. టి. ఆర్. సి. విజయం

హైదరాబాద్, మే 12 — చేగమీడు పోలీసు స్టేడియంపై జరుగుతున్న "ఎ" డివిజన్ హాకీలీగ్ టోర్నమెంటులో రోడ్‌ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ సెంట్రల్ పోలీసు లైన్స్ జట్టుపై ఒకే ఒక్కగోలుతో విజయం సాధించింది.

విజయ కారణమైన గోలును సెంటర్ ఫార్వర్డ్ దాటు చేశాడు.

సైట్వీ గ్రౌండ్స్ వద్ద జరిగిన పోటీలో ఇ. ఎం. ఇ. కాలేజి జట్టు అకౌంటెంట్ జనరల్ ఆఫీసు రిక్రియేషన్ క్లబ్బుపై స్కోరు 3-1 తో గెలుపొందాడు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, మే 12

వెండి 1 కిలోగ్రాము	490-00
10 గ్రాములు	4-90
కొబ్బరికాయలు [1000]	
విజయవాడలో	520-00
పాలకొల్లులో	470-00
అమలాపురంలో	450-00
ధాన్యం (కొత్తవి)	
అక్కుట్ల 75 కి. గ్రా.	40-00
నెంబర్లు	—
బియ్యం	
అక్కుట్ల (కొత్తవి) 100 కి. గ్రా	86-00
నెంబర్లు (పాతవి)	136-00
అపరాలు	
కందులు	105-0.
మినుములు	107-00
పెసలు	105-00
శనగలు	105-00
వేరుశనగకాయ	—
వేరుశనగ పప్పు	
వేరుశనగ నూనె	490-00

మద్రాసు మార్కెట్టు

ఓపెనింగ్

మద్రాసు, మే 12 —

వేరుశనగపప్పు	178-00
వేరుశనగ నూనె	468-00
వేరుశనగ పిండి	46-50
ఆముదం నూనె	310-00

హైదరాబాద్ ధరపరలు

హైదరాబాద్, మే 2 — శ్రీ కె. జయప్రకాష్ రామ్ అండ్ కో వారి వద్దనేటి ధరపరలు ఈ కింది విధంగా వున్నాయి ఫోన్: నెం. (43989).

(ధరలు 100 కె. జి. లకు)

తెల్లజొన్నలు	83-00	85-00
పెసరపప్పు	135-00	144-00
మినపపప్పు	138-00	144-00
శనగపప్పు	120-00	123-00
నిరిశనగపప్పు	116-00	118-00
ధనియాలు	165-00	200-00
ఇలాతికాయ	135-00	150-00
చక్కెర తొన్నలు	58-00	60-00
పప్పు తొన్నలు	62-00	64-00
బెల్లం	350-00	355-00
కందులు	108-00	112-00
చిన్న కందులు	—	—
ఎర్ర కందులు (చిన్నవి)	95-00	108-00
పెసలు	100-00	112-00
మినుములు	100-00	110-00
శనగలు	106-00	108-00
ఉలవలు	45-50	46-50
బెల్లం	40-00	55-00
నువ్వులు	58-00	60-00
వైదులు	60-00	61-00
మొక్క జొన్నలు	62-00	65-00
మిరపకాయలు	490-00	525-00
చింతపండు	135-00	215-00
ఎర్రగడ్డలు	110-00	190-00
ఉల్లిగడ్డలు	25-00	27-00
గోధుమలు	95-00	115-00
ఎర్రగోధుమలు	—	—
బియ్యం	134-00	135-00
నువ్వులు	260-00	300-00
ఇలాతివలుకులు (పెద్దవి)	250-00	260-00
ఆముదాలు	120-00	130-00
వత్తి గింజలు	—	—
పెద్ద కందిపప్పు	146-00	153-00
చిన్న కందిపప్పు	133-00	140-0

ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖామాత్యులు గౌరవనీయులు శ్రీ యం. యస్. లక్ష్మీనరసయ్యగారికి
ఈ నెల 7 వ తేదీన ప్రముఖ మోటారు రవాణా సంస్థ
శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు ప్రయివేట్ లిమిటెడ్
కాకినాడ వారిచే తయారుచేయబడుచున్న
SRMT
మోటారు విడి భాగములను వారి ఫ్యాక్టరీ ఆవరణలో కంపెనీ జాయింటు మేనేజింగు డైరెక్టరు శ్రీ నక్కా సూర్యనారాయణమూర్తి (ఎదురుగా వున్నవారు) మోటారు విడిభాగముల ప్రాముఖ్యతను మంత్రిగారికి వివరిస్తున్నప్పటి ఛాయా చిత్రం. మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్యగారి ప్రక్కన వున్నవారు కంపెనీ పూర్తికాలపు డైరెక్టరు శ్రీ కె. వి. ఆర్. చౌదరిగారు

ప్రజల అభిమాన పాత్రము
లిప్టన్



హిమాలయన్ గోల్డెన్ డస్ట్
ఎందుచేతననగా, లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ సామాన్యమైన టీ కాదు. ప్రపంచ ప్రజలందరినీ మురిపించే నలక్షణాలు యిందులో పుష్కలంగా వున్నాయి.
సరియైన చిక్కదనం, బ్రహ్మాండమైన రుచితో కూడిన మేలైన పానీయం. అంతేకాదు, ప్రతి పొట్లమునుంచి ఎన్నో కప్పుల టీ లభిస్తుంది. సేవించుటకు, యిచ్చుటకు కూడా చాలా సంతోషదాయకము.
అందుకే ప్రజల అభిమానము పొందినది.
లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ
LIPTON లిప్టన్స్ అంటే మంచి టీ
LHGC-9 TEL



ఓగలె ప్రభాకర్ లాంతరు

కన్ను పొడుచుకొన్నా కనపడని చీకట్లో, రాళ్లూ రప్పలూగల చోట్లు, ఎగుడు దిగుడుగా ఉండే కొండ దారుల్లో, చెట్టూ పుట్టల్లో, పురుగూ పుట్రా ఉండే చోట్లు, వెలుగునిచ్చి చక్కగా దారి చూపుతుంది.



ఓగలె గ్లాస్ వర్క్స్ లిమిటెడ్,
ఓగలెవాడి, జిల్లా: సతారా.
STUSA 4/67

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada
Editor: Narla VenkateswaraRao.